

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

22nd ANNIVERSARY



ఆదివారం 04-10-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 168 రూ॥ 6.00














# కొత్తపుంతలు తొక్కుతున్న ఫిరాయింపుల ప్రహసనం

- గతంలో వ్యక్తిగత అసంతృప్తులే ఫిరాయించేవారు
- కానీ ఇప్పుడు సామూహిక ఫిరాయింపులతో కొత్త పంథా
- ఫిరాయింపుల చట్టం వర్తించకుండా జాగ్రత్తలు
- చట్టంలో లొసుగులను చక్కగా ఉపయోగించుకుంటున్న పార్టీలు
- ఫిరాయింపులు అత్యధికంగా వున్న రాష్ట్రం నాగాలాండ్
- మూడో స్థానంలో తెలంగాణ
- ఎక్కువగా లాభపడింది బీజేపీ
- అధికంగా నష్టపోయింది కాంగ్రెస్
- తెలంగాణలో కాంగ్రెస్‌కు లబ్ధి
- నష్టపోయింది బీఆర్ఎస్
- ఫిరాయింపుల్లో ప్రత్యేకత నిలుపుకున్న నవ్యాంధ్ర
- దానంపై వేటుతో, మిగిలిన 8మందిపై వేలాడుతున్న కత్తి!





**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాజకీయ నాయకులలో పెరుగుతున్న 'ఆయా రామ్, గయా రామ్' సంస్కృతి, అధికారం, డబ్బు పై ఆశ ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తోందని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఏడీఆర్) ఆందోళన వ్యక్తం చేసింది. అంతేకాదు ఫిరాయింపులను నిరోధించేందుకు కొన్ని సిఫారసులుకూడా చేసింది. ఫిరాయింపులపై అనర్హత వేటు వేసే అధికారాన్ని స్పీకర్లకు కాకుండా, కేంద్రంలోరాష్ట్రపతికి, రాష్ట్రాల్లో గవర్నర్లకు (ఎన్నికల సంఘం సలహా మేరకు) బదిలీ చేయాలి. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడానికి ఒక ఖచ్చితమైన సమయ పరిమితిని విధించాలి. పార్టీ మారిన ప్రజాప్రతినిధులు మళ్లీ ఉప ఎన్నికల్లో గెలిచే వరకు ఎలాంటి ప్రభుత్వ అధికారిక పదవులు (మంత్రి పదవులు వంటివి) చేపట్టకుండా నిషేధించాలి. ఇవి ఫ్రంట్ ప్రధానంగా చేసిన సిఫారసులు. అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్),నేషనల్ ఎలక్షన్ వాచ్ ఉమ్మడిగా దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధుల పార్టీ ఫిరాయింపులపై 2026 సెప్టెంబర్ 24న ఒక తాజా నివేదికను విడుదల చేశాయి. 2022 నుండి 2026 మధ్య కాలంలో ఎన్నికల్లో గెలిచిన తర్వాత పార్టీలు మారిన సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేల వివరాల ఆధారంగా ఈ నివేదికను తయారుచేసి మొత్తం ఫిరాయించిన ఎమ్మెల్యేలు, ఎంపీల సంఖ్య, వీటివల్ల నష్టపోయిన, లాభపడిన పార్టీల వివరాలను నివేదికలో పొందుపరచాయి. విచిత్రమేమంటే ఈ ఫిరాయింపుల్లో తెలంగాణ మూడోస్థానంలో వుండటం! దేశంలోనిమొత్తం 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 111 మంది సిట్టింగ్ ప్రజాప్రతినిధులు (26 మంది లోక్‌సభ ఎంపీలు, 7 మంది రాజ్యసభ ఎంపీలు, 78 మంది ఎమ్మె ల్యేలు) పార్టీలు మారినట్లు నివేదిక వెల్లడించింది. ఇక ఫిరాయింపులు అత్యధికంగా వున్న రాష్ట్రంనాగాలాండ్! ఇక్కడ 32 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. 20 మంది ఎంపీలు పార్టీలు ఫిరా యించిన పశ్చిమ బెంగాల్? రెండో స్థానంలో వుంది. ఇక తొమ్మిదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుతో తెలంగాణ మూడోస్థానాన్ని ఆక్రమించింది. గోవా పంజాబ్‌ల్లో ఎనిమిదేసి చెప్పున ఎమ్మెల్యేల ఫిరాయింపుతో తర్వాతి స్థానంలో వున్నాయి. ఈ జంపింగ్‌ల వల్ల అత్యధికంగా నష్టపోయిన పార్టీ నాగాలాండ్‌కు చెందిన ఎన్‌డీపీపీ (25)కాగా, 20మంది ఎంపీల ఫిరాయింపుతో ఆలిండియా తఅణమూల్ కాంగ్రెస్ రెండోస్థానంలో వుంది. కాంగ్రెస్ (19), బీఆర్ఎస్ (9) తర్వాతి స్థానాల్లో వున్నాయి. ఇక లాభపడిన పార్టీల విషయానికి వస్తే నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్-32), బీజేపీ (29), నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీపీఐ-20) లలో చేరారు. కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా 19 మంది ప్రజాప్రతినిధులను కోల్పోయినప్పటికీ, తెలంగాణలో 9 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తన వైపు తిప్పుకోగలిగింది.

## గతంలోకూడా...

అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ సంస్థలు గతంలో కూడా ఇటు వంటి నివేదికలను పలుమార్లు విడుదల చేశాయి. ఎన్నికల్లో పారదర్శకత, రాజకీయ జవాబుదారీతనం కోసం పనిచేసే ఈ సంస్థలు.. నిరంతరం ప్రజాప్రతినిధుల అఫిడవిట్లను, పార్టీ ఫిరా యింపుల సరళిని విశ్లేషిస్తూ నివేదికలను ప్రజల ముందుకు ఉంచుతాయి. 2014..21 కాలానికి ఏడీఆర్ విడుదల చేసిన నివేదిక ప్రకారం ఆ ఏడేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా పార్టీలు మారిన ఎంపీలు, ఎమ్మెల్యేలలో అత్యధికులు (దాదాపు 35% మంది) కాంగ్రెస్ పార్టీకి చెందినవారేనని, అలాగే ఫిరాయించిన వారిలో ఎక్కువ మంది బీజేపీలో చేరారని పేర్కొంది. 2016...20...ఈ ఐదేళ్ల కాలంలో జరిగిన ఎన్నికల ఆధారంగా 443 మంది ఎమ్మెల్యేలు, ఎంపీల అఫిడవిట్లను విశ్లేషించి 2021 మార్చిలో ఒక నివేదిక ఇచ్చారు. ఇందులో పార్టీ మారిన మొత్తం ఎమ్మెల్యేలలో 44.9% మంది (182 మంది) బీజేపీలో చేరగా, అప్పటి తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) లోకి 25 మంది ప్రజాప్రతినిధులు చేరినట్లు నివేదించారు. ఈ ఐదేళ్ల కాలంలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల వల్లే మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పడిపోయాయని కూడా నాడు ఏడీఆర్ స్పష్టం చేసింది.

## 2004...14 మధ్యకాలంలో...

2004...2014 మధ్యకాలంలో జరిగిన లోక్‌సభ ఎన్నికలు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఆధారంగా రాజకీయ నాయకుల ఫిరాయింపుల సరళిపై నివేదికలను సమర్పించాయి. ఆ దశాబ్ద కాలానికి (యూపీఏ-1 మరియు యూపీఏ-2 హయాం) సంబంధించి ఈ సంస్థల నివేదికలు విశ్లేషించిన కొన్ని ముఖ్యమైన అంశాలీవిధంగా వున్నాయి. ఏడీఆర్ విశ్లేషణల ప్రకారం, 2004 కంటే ముందు ఎన్నికల్లో పార్టీలు మారి పోటీ చేసిన అభ్యర్థుల విజయాల శాతం 25% పైగా ఉండేది. అయితే, 2009 నాటికి ఈ సక్సెస్ రేట్ 15% కి పడిపోయింది. యూపీఏ హయాం ముగిసే సమయానికి జరిగిన 2014 లోక్‌సభ ఎన్నికలపై ఏడీఆర్? ప్రత్యేక నివేదిక ఇచ్చింది. ఆ ఎన్నికల్లో వివిధ పార్టీల నుండి టికెట్లు రాకనో లేదా ఇతర కారణాల వల్లనో మొత్తం 264 మంది ఫిరాయింపుదారులు పోటీ చేయగా, వారిలో కేవలం 38 మంది (14.4%) మాత్రమే విజ యం సాధించారని సంస్థ స్పష్టం చేసింది. అయితే 2014 తర్వాత దేశంలో ఫిరాయింపుల సం ఖ్య గణనీయంగా పెరగడం మరియు దానివల్ల రాష్ట్ర ప్రభుత్వాలు పడిపోవడం వంటి పరిణామాలు ఎక్కువయ్యాయి. అందువల్ల, ఏడీఆర్ సంస్థ 2014 తర్వాత (ఉదాహరణకు 2014-2021, 2016-2020, మరియు తాజాగా 2022-2026) కాలాలపై మరింత సమగ్రమైన ప్రత్యేక "ఫిరాయింపుల విశ్లేషణాత్మక నివేదికలను" విడుదల చేస్తూ వస్తోంది. 2004-2014 మధ్య కాలంలో మాత్రం ప్రతి ఎన్నికల అఫిడవిట్ల విశ్లేషణలో భాగంగా ఈ ఫిరాయింపుల డేటాను విడుదల చేశాయి.

## స్పష్టమైన తేడాలు

అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నివేదికల ప్రకారం, 2014కు ముందు (యూపీఏ హయాం) మరియు 2014 తర్వాత (ఎన్డీఏ హయాం) దేశంలో జరిగిన పార్టీ ఫిరాయింపుల సరళిలో, అలాగే వారిపై ఓటర్ల స్పందనలో స్పష్టమైన వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. 2014కు ముం దు ఫిరాయింపులు ఎక్కువగా వ్యక్తిగత ప్రయోజనాలు లేదా టికెట్ దక్కని అసంతఅప్తి కారణంగా జరిగేవి. దీనివల్ల ప్రభుత్వాలు పడిపోవడం చాలా అరుదుగా జరిగేది. కానీ 2014 తర్వాత, పెద్దసంఖ్యలో ఎమ్మెల్యేలు సామూహికంగా ఫిరాయించడం ద్వారా మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలలో ఏకంగా ప్రభుత్వాలే మారిపోయాయి. 2004-2014 మధ్య కాలంలో ప్రాంతీయ పార్టీలు మరియు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ వైపు కూడా చేరికలు ఉండేవి. అయితే, 2014 తర్వాత జరిగిన ఫిరాయింపులలో సిం హభాగం బీజేపీ వైపునకే సాగాయి. 2016-2020 నివేదిక ప్రకారం, పార్టీ మారిన మొత్తం ఎమ్మెల్యేలలో దాదాపు 45% మంది బీజేపీలోనే చేరారు. 2014 తర్వాత దేశవ్యాప్తంగా అత్యధికంగా నష్టపోయింది కాంగ్రెస్ పార్టీ. ఆ తర్వాత ప్రాంతీయ పార్టీలైన బీఆర్ఎస్ (తెలంగాణ), తఅణ మూల్ కాంగ్రెస్ (పశ్చిమ బెంగాల్) వంటి పార్టీల నుండి ప్రజాప్రతినిధులు ఎక్కువగా అధికార పార్టీల వైపు ఫిరాయించారు. 2014కు ముందు ఎన్నికల సమయంలో స్వతంత్రంగా లేదా వేరే పార్టీ టికెట్‌పై మారిన వారిని ఓటర్లు ఎక్కువగా తిరస్కరించేవారు. కానీ, 2014 తర్వాత ప్రభు త్వాలను పడగొట్టి, అధికార పార్టీల అండతో, భారీ ఆర్థిక వనరులతో ఉప ఎన్నికల బరిలోకి దిగిన ఫిరాయింపుదారులలో ఎక్కువ మంది తిరిగి విజయం సాధించగలుగుతున్నారని ఏడీఆర్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు తీర్పును అపహాస్యం చేయడమేనని సంస్థ పేర్కొంది.

## తెలంగాణలో ఫిరాయింపుల చరిత్ర

2014 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్ - ప్రస్తుత బీఆర్ఎస్) 63 సీట్లతో సాధారణ మెజారిటీ సాధించింది. అయితే, ఆ తర్వాత స్థిరమైన ప్రభుత్వం మరియు రాజకీయ బలం కోసం ఇతర పార్టీల నుండి చేరికలను ప్రోత్సహించింది. ఈ కాలంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 15 మంది ఎమ్మెల్యేలలో 12 మంది, కాంగ్రెస్ పార్టీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు, వైఎస్సార్ కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు, అలాగే బీఎస్పీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరారు. టీడీపీకి చెందిన 12 మంది ఎమ్మెల్యేలు (మూడింట రెండొంతుల మెజారిటీ) సామూహికంగాచేరడంతో, వారిని విలీనంగా గుర్తిస్తూ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. దీనివల్ల వారిపై అనర్హత వేటు పడలేదు. 2018 ఎన్నికల్లో టీఆర్ఎస్ 88 సీట్ల భారీ మెజారిటీతో గెలిచింది. అయినప్పటికీ, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది ఎమ్మెల్యేలలో 12 మంది టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇక్కడ కూడా మూడింట రెండొంతుల మంది సభ్యులు మారడంతో కాంగ్రెస్ శాసనసభా పక్షాన్ని టీఆర్ఎస్‌లో విలీనం చేశారు.

## దానంనాగేందర్ ఉదంతంతో మారిన సమీకరణాలు

ఇటీవల 2026 సెప్టెంబర్ 18న తెలంగాణ హైకోర్టు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దాణం నాగేందర్‌పై అనర్హత వేటు వేసింది. ఆయన బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే, కాంగ్రెస్ టికెట్‌పై 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ తీర్పును 2026 సెప్టెంబర్ 24న సు ప్రీంకోర్టు కూడా సమర్థించడంతో, మిగిలిన 8 మంది ఎమ్మెల్యేల భవితవ్యంపై న్యాయపరమైన ఉచ్చు బిగుసుకుంది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఒక పార్టీ శాసనసభా పక్షం వేరే పార్టీలో విలీనం కావాలంటే మూడింట రెండొంతుల మంది ఎమ్మెల్యేలు మారాలి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున గెలిచిన 39 మంది ఎమ్మెల్యేలలో కేవలం 9 మంది మాత్రమే మారారు (ఇందులో ఒకరైన గూడెం మహిపాల్ రెడ్డి తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరారు). ఈ సంఖ్య విలీనానికి అవసరమైన మెజారిటీ కంటే చాలా తక్కువగా ఉండటం వల్ల, వీరిపై అనర్హతవేటు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చట్ట నిపుణులు విశ్లేషిస్తున్నారు. రాజ్యాంగ నిపుణుల ప్రకారం, దానం నాగేందర్ కేసు (ఎమ్మెల్యేగా ఉంటూ ఎంపీగా పోటీ చేయడం) మిగిలిన 8 మంది కేసుల కంటే కొద్దిగా భిన్నమైనది. అయినప్పటికీ, వారు పార్టీ మారిన విధానం 10వ షెడ్యూల్ నిబంధనలకు విరుద్ధంగా ఉండటం వల్ల వారి శాసనసభ సభ్యత్వానికి తీవ్ర ముప్పు పొంచి ఉందనేది వాస్తవం. దానం నాగేందర్ కేసులో విజయం సాధించడంతో, బీఆర్ఎస్ పార్టీ మిగిలిన ఎమ్మెల్యేలపై కూడా అనర్హత వేటు వేయాలని స్పీకర్‌పై ఒత్తిడి పెంచింది. హైకోర్టులో వీరిపైదాఖలైన పిటిషన్లపై వచ్చే నెలలో తీర్పు వచ్చే అవకాశం ఉంది. గతంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వీరిపై వచ్చిన అనర్హత పిటిషన్లను తోసిపుచ్చినప్పటికీ, కోర్టు ఆదేశాల ప్రకారం దీనిపై న్యాయ సమీక్ష జరుగుతోంది. ఒకవేళ కోర్టు వీరందరిపై అనర్హత వేటు వేస్తే, ఈ స్థానాలకు ఉప ఎన్నికలు రావడం ఖాయం. ఇందుకోసం ప్రజా తీర్పును ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ సవాల్ విసురుతోంది. కాగా పక్షపాత నిర్ణయాలకు తావులేకుండా ఇలాంటి ఫిరాయింపుదారులపై తక్షణమే 'ఆటోమేటిక్ అనర్హత' వేటు వేసేలా చట్టాన్ని సవరించాలని ఏడీఆర్ డిమాండ్ చేస్తోంది

## నవ్యాంధ్రలో...

2014-19 మధ్యకాలంలో నాడు విపక్షమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్సార్‌సీపీ)కి చెందిన 23 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ (టీడీపీ) లోకి ఫిరాయించారు. వీరిలో నలుగురు ఎమ్మెల్యేలకు నాటి టీడీపీ ప్రభుత్వంలో మంత్రి పదవులు కూడా దక్కాయి. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడం వల్ల వారి పదవులు కొనసాగాయని ఏడీఆర్ చట్టపరమైన లసుగుల విశ్లేషణలో ఉదాహరణగా పేర్కొంది. 2019 ఎన్నికల తర్వాత విపక్ష టీడీపీకి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు (వల్లభనేని వంశీ, కరణం బలరామ్, మద్దాలి గిరి, వాసుపల్లి గణేష్) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. అయితే, వారు సాంకేతికంగా అసెంబ్లీలో రాజీనామా చేయకుండా, అధికారికంగా పార్టీ కండువా కప్పుకోకుండా కేవలం "మద్దతుదారులు"గా కొనసాగడం వల్ల చట్టం నుండి లసుగులను ఎలా వాడుకున్నారో ఏడీఆర్? నివేదికలు ఎత్తిచూపాయి. అలాగే నాటి అధికార పార్టీ వైఎస్సార్సీపీ కి చెందిన నలుగురు ఎమ్మెల్యేలు (ఆనం రామనారాయణ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఉండవల్లి శ్రీదేవి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి) ఆ తర్వాత టీడీపీ వైపు మొగ్గు చూపడం, వారిపై అనర్హత వేటు పడటం వంటి పరిణామాలు కూడా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల (2014, 2019, 2024) సమయంలో పోటీ చేసిన అభ్యర్థుల హిస్టరీని విశ్లేషిస్తూ ఏడీఆర్ ప్రత్యేక నివేదికలు ఇచ్చింది.

**మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి**

టికెట్లు దక్కక చివరి నిమిషంలో పార్టీలు మారి పోటీ చేసిన 'పార్టీ హాప్పర్స్' వివరాలను, వారి ఆస్తుల పెరుగుదలను ఏపీ నివేదికలలో ప్రత్యేకంగా పొందుపరచడం విశేషం.

## పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం

1985లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం రాజకీయ స్థిరత్వం కోసం ఈ చట్టాన్ని తెచ్చినప్పటికీ, ఇందులో ఉన్న కొన్ని లసుగులను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా వాడుకుంటున్నాయని పేర్కొంది. ఈ చట్టం ప్రకారం ఒక ప్రజాప్రతినిధిపై అనర్హత వేటు వేయాలా వద్దా అనే తుది నిర్ణయాధికారం అసెంబ్లీ స్పీకర్ లేదా లోక్‌సభ స్పీకర్‌కు ఉంటుంది. స్పీకర్ అధికార పార్టీకి చెందినవ్యక్తి కావడం వల్ల, విపక్షాల నుండి అధికార పార్టీలోకి వచ్చే వారిపై నిర్ణయాన్ని నెలల తరబడి, ఒక్కోసారి ఐదేళ్ల పదవీకాలం ముగిసేవరకు పెండింగ్‌లో ఉంచుతున్నారు. చట్టం ప్రకారం ఒక పార్టీకి చెందిన మూడింట రెండొంతుల మంది ఎమ్మెల్యేలు లేదా ఎంపీలు విడిపోయి వేరే పార్టీ లో చేరితే, దానిని 'విలీనం'గా పరిగణిస్తారు. వారిపై అనర్హత వేటు పడదు. ఇది ఒంటరి ఫిరా యింపులను అడ్డుకుంటున్నా, 'సామూహిక ఫిరాయింపుల'కు చట్టబద్ధత కల్పిస్తోందని విమర్శలుఉన్నాయి. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం అనర్హత పిటిషన్‌పై స్పీకర్ ఎంత కాలంలో గా నిర్ణయం తీసుకోవాలో ఎక్కడా ఖచ్చితమైన సమయ పరిమితి లేదు. 2020లో సుప్రీంకోర్టు ఒక తీర్పులో 3 నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని సూచించినప్పటికీ, ఇది అన్ని వేళలా కచ్చితంగా అమలు కావడం లేదు. చట్టం నుండి తప్పించుకోవడానికి ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామా చేసి, అధికార పార్టీ తరపున ఉప ఎన్నికల్లో పోటీ చేసి మళ్లీ గెలుస్తున్నారు. ఇది చట్టం యొక్క మూల ఉద్దేశాన్ని నీరుగారుస్తోంది.




నిఖార్సయిన వార్తల నిజరూపం

22ND ANNIVERSARY 2004-2026

# నేటిధాత్రి®

తెలుగు వార్తా పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 04-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 168 రూ॥ 6.00








# జూనియర్లను చిదిమేస్తున్న ర్యాగింగ్ భూతం!

## ఎన్ని చట్టాలు అమల్లో వున్నా నిరంతరాయంగా కొనసాగుతున్న వైనం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- మెడికల్ కళాశాలల్లోనే అధికం
- ర్యాగింగ్ లో అగ్రస్థానం ఉత్తరప్రదేశ్?
- తమిళనాడు, కేరళంలలో కూడా యదేచ్ఛగా కొనసాగుతున్న వైనం
- కేసులు నమోదు కాకున్న తెలుగు రాష్ట్రాల్లో కూడా ర్యాగింగ్?
- సీనియర్లకు భయపడి రిపోర్టులు చేయకపోవడమే కారణం
- వివిధ అంశాల్లో సీనియర్ల సహాయం అవసరం కావడమే కారణం
- సీసీ కెమేరాలకు అందుబాటులో లేని ప్రదేశాల్లో ర్యాగింగ్?
- సాధారణంగా అర్ధరాత్రి వేళల్లో క్యాంపస్ లలో జరుగుతున్న ర్యాగింగ్?
- తేలిగ్గా కొట్టిపారేస్తున్న ప్రొఫెసర్లు
- రిప్యుటేషన్ దెబ్బతింటుదన్న భయంతో బయటపెట్టని కళాశాలలు



**హైదరాబాద్, నేటిధాత్రి:**

వైద్య విద్యార్థుల భద్రత, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి మరియు ర్యాగింగ్ రహిత వాతావరణాన్ని సఅష్టించడానికి ఎన్ఎమ్‌సీ గత ఆగస్టు నెలలో ఈ కఠినమైన ఆదేశాలను ఇచ్చింది. వీటి ప్రకారం ప్రతి మెడికల్ కళాశాలలో తప్పనిసరిగా యాంటీ-ర్యాగింగ్ కమిటీలను, ప్రత్యేక స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలి. హాస్టళ్లు, కారిడార్లు, ప్రవేశ ద్వారాలు వంటి కీలక ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలి. ప్రవేశాల సమయంలోనే విద్యార్థులుమరియు వారి తల్లిదండ్రుల నుండి ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ఆన్‌లైన్ అండర్‌టేకింగ్/అఫిడవిట్ తీసుకోవడం తప్పనిసరి. ఒకవేళ ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడినట్లు నిర్ధారణ అయితే, వారిపై తక్షణమే సస్పెన్షన్, హాస్టల్ నుంచి బహిష్కరణ లేదా తీవ్రతను బట్టి కాలేజీ గుర్తింపు రద్దు లాంటి కఠినమైన చర్యలు ఉంటాయి. విద్యార్థుల ఒత్తిడిని తగ్గించడానికి కాలేజీల్లో ప్రత్యేక స్టూడెంట్ వెల్‌నెస్ సెంటర్లు, ప్రొఫెషనల్ కౌన్సెలర్లను అందుబాటులో ఉంచాలి. ఈ నిబంధనల అమలులో విఫలమైతే సదరు వైద్య విద్యా సంస్థలపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ఎన్ఎమ్‌సీ హెచ్చరించింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ జూలై 22న విడుదల చేసిన అడ్వైజరీ ఆధారంగా ఎన్ఎమ్‌సీ ఈ ఆదేశాలు ఇచ్చింది. దీని ప్రకారం దేశంలోని అన్ని వైద్య విద్యా సంస్థలు తప్పనిసరిగా ఆగస్టు 12ను యాంటీ-ర్యాగింగ్ దినోత్సవంగా, అలాగే ఆగస్టు 12 నుండి ఆగస్టు 18 వరకు యాంటీ-ర్యాగింగ్ వారోత్సవాలు నిర్వహించాలని, నిర్దేశిత భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించింది. ఇంతవరకు బాగానే వుంది కానీ, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్నా ర్యాగింగ్ భూతాన్ని అరికట్టడం కష్టతంగా మారిందనేది క్షేత్రస్థాయి పరిస్థితులను గమనిస్తేఅవగతమవుతుంది.

### పరిచయం పేరుతో శాడిజం

కొత్త విద్యాసంవత్సరం ప్రారంభమైన ప్రతిసారీ విద్యార్థులు, తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసే ర్యాగింగ్ మహమ్మారి ఉన్నత విద్యాసంస్థల ఉనికికే సవాలుగా నిలుస్తోంది. కేవలం 'పరిచయం' లేదా 'భయం పోగొట్టడం' అనే ముసుగులో సీనియర్లు జరుపుతున్న ఈ అనైతిక చేష్టలు చివరకు విద్యార్థుల ప్రాణాలను బలిగొనడం లేదా వారిని మానసిక రోగులుగా మార్చడం వరకు వెళ్తున్నాయి. భారతదేశంలో ర్యాగింగ్ నిరోధానికి కఠినమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, క్షే త్రస్థాయిలో పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధికారిక గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా ర్యాగింగ్ ఫిర్యాదులు ఏటా పెరుగుతున్నాయి. 2024లో రికార్డు స్థాయిలో 1,084 ఫిర్యాదులు నమోదయ్యాయి, ఇది గడిచిన తొమ్మిదేళ్లలో అత్యధికం (2022లో 883, 2023లో 962 ఫిర్యాదులు వచ్చాయి). గత మూడు సంవత్సరాలలో (2022-2024 మధ్య) దేశంలో దాదాపు 51 మంది విద్యార్థులు ర్యాగింగ్ భరించలేక ఆత్మహత్యలకు పాల్పడటం లేదా ఘర్షణల్లో మరణించడం జరిగింది. మొత్తం నమోదవుతున్న కేసులలో 38.6% ఫిర్యాదులు మెడికల్ కాలేజీల నుంచే వస్తున్నాయి. అంతేకాకుండా, తీవ్రమైన హింసతో కూడిన కేసులలో 35.4%, ర్యాగింగ్ మరణాలలో 45.1% మెడికల్ రంగ విద్యాసంస్థల్లోనే చోటుచేసుకోవడం విచారకరం. జాతీయ యాంటీ-ర్యాగింగ్ పోర్టల్ డేటా ప్రకారం ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు దేశంలోని మొత్తం ఫిర్యాదులలో 35% కంటే ఎక్కువ వాటాను కలిగి ఉన్నాయి.

### ఒకరకమైన డిఫెన్స్ మెకానిజం

చదువు నేర్పే సరస్వతీ నిలయాల్లో ఈ వికఅత క్రీడ సాగడానికి సీనియర్లమైన తాము జూనియర్ల కంటే అధికులమనే అహంకారం, వారిపై నియంత్రణ సాధించాలనే వికఅత మానసిక తత్వమే దీనికి ప్రధాన కారణం. "మాకు సీనియర్లు చేశారు, కాబట్టి మేము జూనియర్లకు చేస్తాం" అనే తప్పుడు సాంప్రదాయం తరతరాలుగా వస్తోంది. నిజానికి సైకాలజీలో దీనిని ఒక రకమైన డిఫెన్స్ మెకానిజం అంటారు. తమను హింసించిన వ్యవస్థను ఎదిరించలేక, చివరకు ఆ వ్యవస్థలో భాగమైపోవడమే దీని ప్రత్యేకత. "ఇది మా క్యాంపస్ సంప్రదాయం, మేమూ భరించాం కాబట్టి మీరు కూడా భరించాల్సిందే" అని తమ పైశాచికత్వాన్ని సమర్థించుకుంటారు. సీనియర్లలో ఒకరిద్దరు సహానుభూతి చూపించాలనుకున్నా, మిగిలిన గ్రూప్ సభ్యులు వారిని "నువ్వు చేతకానివాడివి, నీకు దమ్ము లేదు" అని హేళన చేస్తారు. తోటి స్నేహితుల ముందు తక్కువ కాకూడదనే తాపత్రయంతో, బలవంతంగానైనా మరింత క్రూరంగా ప్రవర్తించడానికి సిద్ధపడతారు. కాలేజీ వాతావరణంలో జూనియర్లపై లభించే అపరిమితమైన నియంత్రణ, ఆధిపత్యం ఒక రకమైన తప్పుడు అహాన్ని పెంచుతుంది. ఒకరిని తమ ముందు మోకరిల్లేలా చేయడం, తమ మాట వినేలా చేయడం ద్వారా వచ్చే వికఅత ఆనందానికి అలవాటు పడతారు. తాము జూనియర్లుగా ఉన్నప్పుడు తమను ర్యాగింగ్ చేసిన సీనియర్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని వీరు గమనిస్తారు. చట్టాలు ఉన్నా కాలేజీ యాజమాన్యాలు ఏమీ చేయలేవనే నమ్మకం, తమకు కూడా ఎలాంటి శిక్ష పడదనే ధీమాను ఇస్తుంది. దీనికి తోడు వెండితెరపై ర్యాగింగ్‌ను గ్లోరిఫై చేస్తూ (సహజమైన వినోదంగా) చూపించడం వల్ల యువత దీన్ని ఒక సరదాగా భావిస్తున్నారు తప్ప క్రిమినల్ నేరంగా గుర్తించడం లేదు. భారతదేశంలో 2009 నాటి యూజీసీ యాంటీ ర్యాగింగ్ రెగ్యులేషన్స్, సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు వివిధ రాష్ట్రాల సొంత చట్టాలు (ఉదాహరణకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 'ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధ చట్టం, 1997') అమల్లో ఉన్నాయి. వీటి ప్రకారం... ర్యాగింగ్‌కు పాల్పడితే కాలేజీ నుంచి బహిష్కరణ, జరిమానా, మరియు 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించవచ్చు. ప్రతి విద్యార్థి, తల్లిదండ్రులు ప్రవేశ సమయంలో యాంటీ ర్యాగింగ్ అఫిడవిట్ సమర్పించడం తప్పనిసరి. కాలేజీ ప్రతిష్ట దెబ్బతింటుందనే భయంతో చాలా విద్యాసంస్థలు అంతర్గతంగానే స మస్యను తొక్కిపెడుతున్నాయి. బాధితుడు ఫిర్యాదు చేసినా 24 గంటల్లోగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలనే నిబంధనను పాటించడం లేదు. హాస్టళ్లలో లేదా ఒంటరి ప్రదేశాలలో జరిగే భౌతిక, లైంగిక హింసకు సంబంధించి జూనియర్లు భయంతో నోరు విప్పడం లేదు. ఫిర్యాదు చేస్తే భవిష్యత్తులో సీనియర్ల నుండి మరింత వేధింపులు ఉంటాయనే ఆందోళన వారిని వెంటాడుతోంది. ర్యాగింగ్ అనేది కేవలం విద్యార్థుల మధ్య జరిగే చిన్న గొడవ కాదు; అది ఒక వ్యక్తి ప్రాథమిక హక్కులను, జీవించే హక్కును కాలరాసే సామాజిక నేరం. కేవలం చట్టాల వల్లే ఇది సాధ్యం కాదు; విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచడం, విద్యాసంస్థలు పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించినప్పుడే ఈ భూతాన్ని పూర్తిగా అంతమొందించగలం.

### పెరుగుతున్న పిర్యాదులు

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ మరియు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం, గడిచిన కొన్నేళ్లుగా ర్యాగింగ్ కేసుల నమోదు సంఖ్య నిరంతరం పెరుగుతోంది. జాతీయ యాంటీ-ర్యాగింగ్ సెల్ నివేదికల ప్రకారం, దేశవ్యాప్తంగా నమోదవుతున్న మొత్తం కేసులలో ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, మరియు కేరళ రాష్ట్రాలు మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. గతంలో కంటే ప్రస్తు తం విద్యార్థుల్లో చైతన్యం పెరగడం, డిజిటల్ పద్ధతిలో (ఇమెయిల్, మొబైల్ యాప్స్ ద్వారా) ర హస్యంగా ఫిర్యాదు చేసే సదుపాయం ఉండటం వల్ల బాధితులు ధైర్యంగా ముందుకు వస్తున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో కాలేజీ క్యాంపస్‌లు మరియు ప్రైవేట్ హాస్టళ్లలో యాజమాన్యాల పర్యవేక్షణ లోపించడం వల్ల రాత్రి వేళల్లో ర్యాగింగ్ సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. భౌతిక దాడులతో పాటు, సామాజిక మాధ్యమాల ద్వారా జూనియర్లను వేధించడం, ట్రోల్ చేయడం వంటి సైబర్ ర్యాగింగ్ ఫిర్యాదులు కూడా ఈ మధ్య కాలంలో గణనీయంగా పెరిగాయి.

### కలచివేస్తున్న మరణాలు, ఆత్మహత్యలు

ర్యాగింగ్ మహమ్మారి కారణంగా జరుగుతున్న మరణాలు మరియు ఆత్మహత్యలు విద్యావ్యవస్థను తీవ్రంగా కలచివేస్తున్నాయి. కేవలం పరిచయం పేరుతో మొదలై, మానసిక వేధింపులు మరి యు భౌతిక హింసగా రూపాంతరం చెంది విద్యార్థుల ప్రాణాలను బలితీసుకుంటున్నాయి. ప్రముఖ యాంటీ-ర్యాగింగ్ ఎన్జీవో 'సొసైటీ ఎగైనెస్ట్ వాయిలెన్స్ ఇన్ ఎడ్యుకేషన్' (సేవ్ ఇండియా) విడుదల చేసిన నివేదిక ప్రకారం, గడిచిన మూడేళ్ల కాలంలోనే (2022Ü2024 మధ్య) దేశవ్యాప్తంగా 51 మంది విద్యార్థులు ర్యాగింగ్ వేధింపుల కారణంగా ప్రాణాలు కోల్పోయారు (ఇందులో ఆత్మహత్యలు, భౌతిక దాడుల వల్ల జరిగిన మరణాలు ఉన్నాయి). ఆశ్చర్యమేమంటే మొత్తం ర్యాగింగ్ మరణాలలో 45.1% మరణాలు కేవలం మెడికల్ కాలేజీల్లోనే సంభవిస్తుండటం. యుజిసి (యూజీసీయాంటీ ర్యాగింగ్ సెల్)నివేదికల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలలో కూడా గడిచిన ఐదేళ్లలో ర్యాగింగ్ ఆత్మహత్యల కేసులు నమోదయ్యాయి. గతంలో గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జరిగిన రిషితేశ్వరి ఆత్మహత్య వంటి ఘటనలు దీనికి సజీవ సాక్ష్యా లు. జూనియర్లను అందరి ముందు బట్టలు విప్పమనడం, అశ్లీల పనులు చేయమని ఒత్తిడి చే యడం, మరియు బూతులు తిట్టడం వల్ల వారి ఆత్మగౌరవం దెబ్బతింటుంది. ఇది తీవ్ర నిరాశకు దారితీసి ఆత్మహత్యలకు ప్రేరేపిస్తుంది. ఇళ్లను వదిలి సరికొత్త వాతావరణంలోకి (హాస్టళ్లకు) వ చ్చే విద్యార్థులకు సీనియర్ల నుండి మద్దతు లభించాల్సింది పోయి, హింస ఎదురయ్యేసరికి వారు తీవ్ర ఒంటరితనానికి గురవుతున్నారు. జూనియర్ల వ్యక్తిగత విషయాలను, ఫోటోలను సోషల్ మీడియా గ్రూపుల్లో పెట్టి వేధించడం వల్ల భరించలేక కొందరు తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. అనేక సందర్భాల్లో బాధితులు ఆత్మహత్య చేసుకునే ముందు కాలేజీ వార్డెన్‌కు లేదా యాజ మాన్యానికి ఫిర్యాదు చేసినా, వారు "ఇదంతా కేవలం క్యాంపస్‌లో సాధారణం'' అంటూ కొట్టిపారేస్తున్నారు. కాలేజీల ప్రతిష్ట దెబ్బతింటుందనే స్వార్థంతో యాజమాన్యాలు కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే విద్యార్థులు తమ ప్రాణాలను పణంగా పెట్టాల్సి వస్తోంది.

### హాట్‌స్పాట్‌లుగా మెడికల్/ఇంజినీరంగ్ కాలేజీలు

మెడికల్ మరియు ప్రొఫెషనల్ కోర్సుల్లో (ఇంజనీరింగ్, ఎంబీబీఎస్ మొదలైనవి) ర్యాగింగ్ ఉధఅతి అత్యధికంగా ఉండటం నేడు అతిపెద్ద ఆందోళనకరమైన అంశం. దేశవ్యాప్తంగా దాదాపు 8,000 పైగా ఇంజనీరింగ్ కాలేజీలు ఉంటే, కేవలం 780 కి పైగా మాత్రమే మెడికల్ కాలేజీలు ఉన్నాయి. అయినప్పటికీ, జాతీయ యాంటీ-ర్యాగింగ్ నివేదికల ప్రకారం దేశంలో నమోదవుతున్న మొత్తం ర్యాగింగ్ కేసులలో 30% నుండి 38.6% వరకు కేవలం మెడికల్ కళాశాలల నుంచే వస్తున్నాయి. ప్రాణాలు కాపాడే వైద్య విద్య అందించే చోట మరియు సాంకేతిక నిపుణులను తయారుచేసే ప్రొఫెషనల్ క్యాంపస్‌లలోనే ఈ వికఅత క్రీడ "హాట్‌స్పాట్"గా మారడానికి ప్రత్యేక కారణాలీవిధంగా వున్నాయి. మెడికల్ మరియు ప్రొఫెషనల్ కోర్సుల్లో క్లినికల్ డ్యూటీలు, ల్యాబ్ రికార్డులు, మరియు ప్రాక్టికల్స్ విషయంలో జూనియర్లు పూర్తిగా సీనియర్లపై ఆధారపడాల్సి ఉం టుంది. ఈ 'డిపెండెన్సీ'ని సీనియర్లు ఆసరాగా చేసుకుని, తమను తాము బాస్‌లుగా భావిస్తూ జూనియర్లపై పూర్తి ఆధిపత్యం చలాయిస్తారు. "మేము చెప్పింది చేయకపోతే ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ చేయిస్తాం" లేదా "హాస్పిటల్‌లో సాయం చేయం" అనే బెదిరింపులు ఇక్కడ ఎక్కువ. మెడికల్, ఇంజనీరింగ్ కోర్సుల్లో సిలబస్ మరియు డ్యూటీ టైమింగ్స్ వల్ల తీవ్రమైన మానసిక ఒత్తిడి ఉం టుంది. కొందరు సీనియర్లు తాము అనుభవిస్తున్న ఈ ఒత్తిడిని మరియు విసుగును వదిలించుకోవడానికి, జూనియర్లను వేధించడాన్ని ఒక చౌకబారు వినోదంగా మార్చుకుంటున్నారు. ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులలో అత్యధికులు కాలేజీ హాస్టళ్లలోనే ఉంటారు. రాత్రి వేళల్లో క్యాంపస్ లోపల ఉండే వార్డెన్లు లేదా ప్రొఫెసర్లు ఈ వేధింపులను పర్యవేక్షించడంలో పూర్తిగా విఫల మవుతున్నారు. బయటి సమాజానికి దూరంగా, నాలుగు గోడల మధ్య హాస్టల్ గదుల్లో జరిగే భౌతిక, లైంగిక హింసలు చాలావరకు బయటకు రావడం లేదు."మా కాలేజీలో ఇదొక ట్రెడిషన్.. మాకు సీనియర్లు చేశారు, మేము మీకు చేస్తాం" అనే తప్పుడు ఆలోచన ఇక్కడ తరతరాలుగా వేరూనుకుపోయింది. దీన్ని ప్రశ్నించే వారిని బలహీనులుగా ముద్ర వేయడం లేదా వారిపై సామాజిక బహిష్కరణ ప్రయోగించడం ప్రొఫెషనల్ కాలేజీల్లో ఎక్కువగా కనిపిస్తుంది.

### నేషనల్ కమిషన్ ప్రత్యేక నిఘా

ఈ తీవ్రతను గమనించిన నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) 2022లో ప్రత్యేకంగా ఎన్ఎంసీ...యాంటీ ర్యాగింగ్ సెల్ ను ఏర్పాటు చేసింది. వైద్య విద్యాసంస్థల్లో ర్యాగింగ్ జరిగితే సదరు కాలేజీ గుర్తింపు రద్దు చేయడం, సీట్లను తగ్గించడం, మరియు భారీ జరిమానాలు విధించేలా నిబంధనలను కఠినతరం చేసింది. ఇటీవల సెప్టెంబర్ 2026లో కూడా ఇండోర్ మెడికల్ కాలేజీలో జరిగిన ర్యాగింగ్ ఘటనపై ఎన్.ఎమ్.సి 24 గంటల్లో నివేదిక కోరుతూ తీవ్రంగా స్పందిం చింది.

### అగ్రస్థానంలో వున్న రాష్ట్రాలు

భారతదేశంలో ర్యాగింగ్ భూతం కొన్ని రాష్ట్రాల్లో మరీ ఎక్కువగా ఉధఅతంగా ఉంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) మరియు జాతీయ యాంటీ-ర్యాగింగ్ హెల్ప్‌లైన్ విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా నమోదవుతున్న మొత్తం ఫిర్యాదులలో సింహ భాగం కేవలం కొన్ని నిర్దిష్ట రాష్ట్రాల నుంచే వస్తున్నాయి. దేశవ్యాప్తంగా ర్యాగింగ్ కేసులలో ఉత్తర ప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. జాతీయ పోర్టల్‌లో నమోదవుతున్న మొత్తం ఫిర్యాదులలో దా దాపు 15% కంటే ఎక్కువ కేసులు ఇక్కడి నుంచే వస్తున్నాయి. ఇక్కడి పెద్ద సంఖ్యలో ఉన్న ప్రొ ఫెషనల్ కాలేజీలు, హాస్టళ్లలో సరైన నిఘా లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ర్యాగింగ్ కేసులలో రెండవ స్థానంలో పశ్చిమ బెంగాల్ నిలుస్తోంది. కోల్‌కతాలోని జాదవ్‌పూర్ యూనివర్సిటీ వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ఇటీవల జరిగిన విద్యార్థుల మరణాలు మరియు తీవ్రమైన ర్యాగింగ్ ఉదంతాలు ఈ రాష్ట్రంలో పరిస్థితి ఎంత ఆందోళనకరంగా ఉందో స్పష్టం చేస్తున్నాయి. ర్యాగింగ్ ఉధఅతిలో మూడవ స్థానంలో మధ్యప్రదేశ్ ఉంది. ముఖ్యంగా ఇక్కడి ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల నుండి ప్రతి ఏటా అత్యధిక సంఖ్యలో ఫిర్యాదులు నమోదవుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాల విషయానికి వస్తే, కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాలు ర్యాగింగ్ కేసులలో ముందంజ లో ఉన్నాయి. అక్షరాస్యత శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇక్కడి ప్రొఫెషనల్ క్యాంపస్‌లలో 'పరిచయం' పేరిట జరిగే వేధింపులు ఎక్కువగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. జాతీయ స్థాయితో పోలిస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు టాప్-5 లో లేనప్పటికీ, ఇక్కడ కేసులు పూర్తిగా శూన్యమేమీ కాదు. ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరే గ్రామీణ ప్రాంత విద్యార్థులు భయంతో చాలా వరకు ఫిర్యాదులు చేయకపోవడం వల్లే ఇక్కడ అధికారిక సంఖ్య తక్కువగా కనిపిస్తుందనేది సామాజిక విశ్లేషకుల అభిప్రాయం. ఈ రాష్ట్రాల్లో ర్యాగింగ్‌ను అరికట్టడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక హెల్ప్‌లైన్లు మరియు కాలేజీలకు కఠినమైన నిబంధనలను జారీ చేశాయి. ఒకవేళ ఏ రాష్ట్రంలోనైనా కాలేజీ యాజమాన్యం ర్యాగింగ్ ఫిర్యాదుపై 24 గంటల్లోగా స్పందించకపోతే, సదరు కాలేజీపై కూడా చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకునేలా చట్టాలు అమల్లో ఉన్నాయి.

### ర్యాగింగ్ మూలాలు

ర్యాగింగ్ హింస అనేది కేవలం కాలేజీల్లో జరిగే ఒక సాధారణ పరిచయ కార్యక్రమం కాదు. ఇది జూనియర్ విద్యార్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ, వారిని శారీరకంగా, మానసికంగా తీవ్ర హింసకు గురిచేసే ఒక వ్యవస్థీకఅత సామాజిక నేరం. క్యాంపస్‌లలో మరియు హాస్టళ్లలో ర్యాగింగ్ ప్రధానంగా మూడు రూపాల్లో రూపాంతరం చెంది విద్యార్థులను వేధిస్తోంది. అందరి ముందు జూనియర్లను బూతులు తిట్టడం, వారి దుస్తులు, రూపం లేదా నేపథ్యాన్ని హేళన చేయడం, గంటల తరబడి నిలబెట్టి కడిగేయడం. ఇది విద్యార్థుల్లో తీవ్ర భయాందోళనలను, ఆత్మన్యూనతా భావాన్ని పెంచుతుంది. అర్ధరాత్రి పూట నిద్రపోనివ్వకుండా చేయడం, సీనియర్ల బట్టలు ఉతికించ డం, వారి గదులను శుభ్రం చేయించడం, శారీరక వ్యాయామాలు (ఉదాహరణకు వందల సిట్-అప్స్) బలవంతంగా చేయించడం మరియు తిరగబడితే భౌతిక దాడులకు దిగడం. జూనియర్లను వివస్త్రలను చేయడం, అశ్లీల పనులు చేయమని ఒత్తిడి చేయడం తీవ్రమైన నేరాలు. ఇటీవలి కాలంలో జూనియర్ల ఫోటోలను, వ్యక్తిగత వివరాలను సోషల్ మీడియా గ్రూపుల్లో పెట్టి వేధించే సైబర్ ర్యాగింగ్ కూడా దారుణంగా పెరిగింది. ర్యాగింగ్ మూలాలు శతాబ్దాల క్రితం నాటి యూ రోపియన్ సైనిక శిక్షణా సంస్థల్లో మరియు పాత ఆంగ్ల విశ్వవిద్యాలయాలలో ఉన్నాయి. కొత్తగా చేరిన సైనికుల్లో క్రమశిక్షణ, తట్టుకునే శక్తిని పెంచడానికి 'హేజింగ్' పేరిట కఠినమైన పనులు చేయించేవారు. అదే కాలక్రమేణా భారతీయ విద్యాసంస్థల్లోకి ప్రవేశించి, వికఅతంగా మారిపో యింది. "మేము సీనియర్లం.. మాకు అన్ని అధికారాలు ఉన్నాయి" అనే తప్పుడు అహంకారం కొందరు విద్యార్థుల్లో ఉంటుంది. జూనియర్లు తమను చూసి భయపడాలని, తమ ముందు తల వంచి నిలబడాలని ఆశించే సైకోటిక్ మానసిక తత్వమే దీనికి ప్రధాన మూలం."ర్యాగింగ్ వల్ల జూనియర్లలో భయం పోతుంది, సీనియర్లతో ఫ్రెండ్‌షిప్ పెరుగుతుంది" అనే ఒక అశాస్త్రీయమైన, తప్పుడు వాదనను క్యాంపస్‌లలో ప్రచారం చేస్తుంటారు. తాము అనుభవించిన హింసను జూనియర్లపై కూడా ప్రయోగించి రివెంజ్ తీర్చుకోవాలనే 'చైన్ రియాక్షన్' దీనికి కారణం. చాలా కాలేజీల్లో ప్రొఫెసర్లు, వార్డెన్లు దీన్ని "విద్యార్థుల మధ్య జరిగే చిన్న సరదా" అని కొట్టిపారేస్తుంటారు. సినిమాల్లో కూడా ర్యాగింగ్‌ను ఒక వినోద సాధనంగా చూపించడం వల్ల యువత దీన్ని తీవ్రమైన క్రిమినల్ నేరంగా గుర్తించలేకపోతున్నారు. చాలా కాలేజీల్లో ప్రొఫెసర్లు, వార్డెన్లు దీన్ని "విద్యార్థుల మధ్య జరిగే చిన్న సరదా" అని కొట్టిపారేస్తుంటారు. సినిమాల్లో కూడా ర్యాగింగ్‌ను ఒక వినోద సాధనంగా చూపించడం వల్ల యువత దీన్ని తీవ్రమైన క్రిమినల్ నేరంగా గుర్తించలేకపోతున్నారు.

### రాఘవన్ కమిటీ సిఫారసులు

భారతదేశంలో ర్యాగింగ్‌ను పూర్తిగా నిర్మూలించడానికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2006లో మాజీ సీబీఐ డైరెక్టర్ ఆర్.కె. రాఘవన్ అధ్యక్షతన ఒక ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటయింది. ఈకమిటీ సమర్పించిన సిఫార్సులు భారతదేశంలో యాంటీ-ర్యాగింగ్ చట్టాలకు మరియు యూజీసీ (యూజీసీ) నిబంధనలకు ప్రధాన పునాదిగా నిలిచాయి. రాఘవన్ కమిటీ చేసిన విప్లవాత్మక సిఫారసులు ఈవిధంగా వున్నాయి. ఏ కళాశాలైనా ర్యాగింగ్ సంఘటనను దాచడానికి ప్రయత్ని స్తే లేదా బాధితుడికి న్యాయం చేయడంలో విఫలమైతే, సదరు సంస్థకు ప్రభుత్వం లేదా యూజీసీ నుండి వచ్చే అన్ని రకాల ఆర్థిక నిధులు మరియు గ్రాంట్లను నిలిపివేయాలి. ర్యాగింగ్‌ను అరికట్టని విద్యాసంస్థల యొక్క అనుబంధాన్ని లేదా విశ్వవిద్యాలయ గుర్తింపును రద్దు చేయాలి. ర్యా గింగ్ అనేది కేవలం కాలేజీ క్రమశిక్షణా రాహిత్యం కాదు, అదొక తీవ్రమైన క్రిమినల్ నేరం. బాధితుడు ఫిర్యాదు చేసిన 24 గంటల్లోగా కాలేజీ యాజమాన్యం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలి. ర్యాగింగ్‌కు పాల్పడినట్లు రుజువైతే సదరు విద్యార్థిని కాలేజీ నుండి తక్షణమే బహిష్కరించడమే కాకుండా, భవిష్యత్తులో దేశంలోని మరే ఇతర విద్యాసంస్థలోనూ ప్రవే శం లభించకుండా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి. నేరానికి పాల్పడిన విద్యార్థులకు అందే అన్ని రకాల ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లను తక్షణమే రద్దు చేయాలి. ప్రతి విద్యాసంస్థలో అధ్యాపకులు, లెక్చరర్లతో కూడిన 'యాంటీ-ర్యాగింగ్ స్క్వాడ్' మరియు 'యాంటీ-ర్యాగింగ్ కమిటీ'లను ఏర్పా టు చేయాలి. ఈ స్క్వాడ్స్ హాస్టళ్లు, క్యాంటీన్లు, లైబ్రరీలలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు నిర్వ హించాలి. కొత్తగా చేరిన జూనియర్ విద్యార్థుల హాస్టళ్లను, సీనియర్ విద్యార్థుల హాస్టళ్లను పూర్తి గా వేర్వేరు భవనాలలో ఉంచాలి. కనీసం మొదటి ఆరు నెలలైనా సీనియర్లు జూనియర్ల హాస్టల్ లోకి ప్రవేశించకుండా నిరోధించాలి. కాలేజీ ప్రారంభంలోనే విద్యార్థులకు, ముఖ్యంగా సీనియర్లకు ర్యాగింగ్ వల్ల జరిగే నష్టాలపై కౌన్సిలింగ్ ఇవ్వాలి. ప్రతి కాలేజీలో ఒక ప్రొఫెషనల్ సైకాలజిస్ట్/కౌన్సిలర్ అందుబాటులో ఉండాలి. అడ్మిషన్ పొందే సమయంలోనే ప్రతి విద్యార్థి మరియు వారి తల్లిదండ్రులు "తాము ఎటువంటి ర్యాగింగ్ చర్యలకు పాల్పడబోము, ఒకవేళ పాల్పడితే చట్టపరమైన శిక్షలకు అర్హులము'' అని లిఖితపూర్వక అఫిడవిట్ సమర్పించడం తప్పనిసరి చేయాలి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రతి ఏటా దేశంలో నమోదవుతున్న ర్యాగింగ్ కేసులు, వాటిపై తీసుకున్న చర్యలకు సంబంధించిన గణాంకాలను ప్రత్యేకంగా ప్రచురించాలని కమిటీ సూచించింది.

### కఠిన చట్టాలున్న ఫలితం శూన్యం

భారతదేశంలో ర్యాగింగ్‌ను నిరోధించడానికి అత్యంత కఠినమైన చట్టాలు, సుప్రీంకోర్టు ఆదేశాలు మరియు విశ్వవిద్యాలయ నిబంధనలు అమల్లో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఈ భూతాన్ని పూర్తి గా అరికట్టలేకపోతున్నాం. భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్) ప్రకారం ర్యాగింగ్ హింస తీ వ్రతను బట్టి క్రిమినల్ అపరాధం , శారీరక దాడి, ఆత్మహత్యకు ప్రేరేపించడం వంటి తీవ్రమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు. నేరం రుజువైతే 3 నుండి 10 సంవత్సరాల వరకు జై లు శిక్ష పడే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో 'ర్యాగింగ్ నిషేధ చట్టం' అమల్లో ఉంది. దీని ప్రకారం ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను కాలేజీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా, కనీసం 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 10,000 వరకు జైలు జరిమానా విధిస్తారు. రాఘవన్ కమిటీ సిఫార్సుల మేరకు రూపొందించిన ఈ నిబంధనల ప్రకా రం, ర్యాగింగ్ చేసిన విద్యార్థిని కాలేజీ నుండి బహిష్కరించాలి, స్కాలర్‌షిప్‌లు రద్దు చేయాలి మరియు దేశంలో మరే ఇతర కాలేజీలో సీటు రాకుండా బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి.

### యాజమాన్యాల ఉదాసీనత

చట్టాలు కాగితాల మీద బలంగా ఉన్నప్పటికీ, వాటి అమలు ప్రక్రియలో ఉన్న లోపాల వల్లే ర్యాగింగ్ ఇంకా కొనసాగుతోంది. ర్యాగింగ్ కేసు బయటకు వస్తే కాలేజీ ప్రతిష్ట దెబ్బతింటుందని, తదుపరి విద్యాసంవత్సరంలో అడ్మిషన్లు తగ్గిపోతాయని విద్యాసంస్థల యాజమాన్యాలు భయపడతాయి. అందువల్ల బాధితుడు ఫిర్యాదు చేసినా, దాన్ని పోలీసుల వరకు వెళ్లకుండా "ఇది కేవలం విద్యార్థుల మధ్య చిన్న గొడవ" అంటూ అంతర్గతంగానే తొక్కిపెట్టడానికి ప్రయత్నిస్తారు. ర్యాగింగ్ సంఘటనలు చాలా వరకు సీనియర్ల హాస్టల్ గదుల్లో, క్యాంపస్‌లో సిసిటివి నిఘా లేని నిర్మా నుష్య ప్రాంతాలలో, లేదా అర్ధరాత్రి వేళల్లో జరుగుతాయి. ఇలాంటి సమయాల్లో బాధితుడి తర పున సాక్ష్యం చెప్పడానికి తోటి జూనియర్ విద్యార్థులు భయంతో ముందుకు రారు. సాక్ష్యాలు లేకపోవడం వల్ల చట్టపరంగా శిక్షలు పడటం కష్టమవుతోంది. భారతదేశంలో క్రిమినల్ కేసుల విచారణ జరగడానికి ఏళ్ల సమయం పడుతుంది. ర్యాగింగ్ కేసు కోర్టుకు వెళ్తే, సదరు విద్యార్థుల విద్యాసంవత్సరాలు వఅథా అవుతాయి. ఈ కోర్టుల చుట్టూ తిరిగే ఓపిక లేక, భవిష్యత్తు నాశనమవుతుందనే భయంతో బాధితుల తల్లిదండ్రులే కేసులను వెనక్కి తీసుకోవడానికి లేదా రాజీ పడ టానికి మొగ్గు చూపుతారు. ఒకసారి పోలీసు కేసో, లేదా కాలేజీ కమిటీకో ఫిర్యాదు చేస్తే.. మిగిలిన సీనియర్లంతా కలిసి సదరు జూనియర్ విద్యార్థిని క్యాంపస్‌లో ఒంటరిని చేస్తారు. ప్రాక్టికల్స్ పరీక్షల్లో సహాయం చేయకపోవడం, హాస్టల్లో వేధించడం వంటివి చేస్తారు. ఈ 'రెండవ విడత వేధింపుల' భయమే విద్యార్థులను నోరు విప్పకుండా చేస్తోంది. ఈ మధ్య కాలంలో భౌతిక హింస కంటే వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల ద్వారా జూనియర్లను మానసికంగా వేధించే ధోరణి పెరిగింది. ప్రస్తుత యాంటీ-ర్యాగింగ్ చట్టాలు భౌతిక హింసపై ఉన్నంత స్పష్టంగా డిజిటల్/సైబర్ వేధింపులపై తక్షణ చర్యలు తీసుకునేలా ఇంకా పూర్తి స్థాయిలో పటిష్టం కాలేదు.




# నేటిధాత్రి®
నిష్పక్షపాత వార్తల నిలయం
తెలుగు వార్త పత్రిక
22ND ANNIVERSARY





ఆదివారం 04-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 168 రూ॥ 6.00


# కన్నం చిన్నది..దోపిడీ పెద్దది? ఎపిసోడ్-3

## "నేటిధాత్రి" బిగ్ బ్రేకింగ్

## "నేటిధాత్రి" కథనాలకు కదిలిన ప్రజా ప్రభుత్వం







- రంగంలోకి దిగిన "సివిల్ సప్లై స్పెషల్ టీం"
- కరీంనగర్ జిల్లాలో స్పెషల్ టీం తనిఖీలు
- మిల్లుల్లోనీ సన్న వడ్ల లెక్క తీస్తున్నారు.

**త్వరలో రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు**

## ఆసియా క్రీడల్లో భారత్ జోరు!

- 21 స్వర్ణాలు సహా 85 పతకాలు.. నాలుగో స్థానం
- హాకీలో 'డబుల్ గోల్డ్'.. మలేసియాపై 5-1తో పురుషుల జట్టు ఘన విజయం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఆసియా క్రీడల్లో భారత్ అదరగొట్టింది. ఆరంభంలో కొంత వెనుకబడినా.. చివరి రెండు రోజుల్లో భారత క్రీడాకారులు వరుస విజయాలతో పతకాల పట్టికలో దూసుకొచ్చారు. హాకీ, క్రికెట్, ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్ తదితర క్రీడాంశాల్లో సత్తా చాటారు. మొత్తంగా 21 స్వర్ణాలు సహా 85 పతకాలతో నాలుగో స్థానంలో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని ముగించారు.

### చివరి రోజుల్లో పసిడి పంట

గురువారం వరకు భారత్ ఖాతాలో 10 స్వర్ణాలు మాత్రమే ఉండగా.. చివరి రెండు రోజుల్లోనే మరో 11 స్వర్ణాలు చేరాయి. క్రికెట్, హాకీ జట్లు పసిడి పతకాలు సాధించగా.. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్‌లోనూ భారత క్రీడాకారులు మెరిశారు. దీంతో భారత్ టాప్-5లోకి దూసుకొచ్చింది.

### హాకీలో డబుల్ గోల్డ్

భారత హాకీకి ఈ ఆసియా క్రీడలు చిరస్మరణీయంగా నిలిచాయి. మహిళల జట్టు 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ స్వర్ణం సాధించగా.. పురుషుల జట్టు ఫైనల్‌లో మలేసియాను 5-1తో చిత్తు చేసి పసిడి కైవసం చేసుకుంది. ఒకే ఆసియా క్రీడల్లో భారత పురుషుల, మహిళల హాకీ జట్లు స్వర్ణాలు సాధించడం ఇదే తొలిసారి.
పురుషుల జట్టు విజయంతో 2028 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌కు నేరుగా అర్హత సాధించింది. ఫైనల్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ రెండు గోల్స్



చేయగా.. జుగ్‌రాజ్ సింగ్, హార్దిక్ సింగ్, శిలానంద్ లక్రా చెరో గోల్ సాధించారు.

### క్రికెట్, కబడ్డీలోనూ పసిడి

క్రికెట్‌లో పురుషులు, మహిళలు స్వర్ణాలు సాధించారు. కబడ్డీలోనూ భారత పురుషులు, మహిళల జట్లు పసిడి పతకాలు కైవసం చేసుకున్నాయి. ఆర్చరీలో ఐదు స్వర్ణాలు సహా 9 పతకాలు భారత్ ఖాతాలో చేరాయి. అథ్లెటిక్స్ నుంచి అత్యధికంగా 24 పతకాలు దక్కాయి.

### గతంతో పోలిస్తే తగ్గిన పతకాలు

2022 హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లో భారత్ 106 పతకాలు సాధించగా.. ఈసారి 85 పతకాలకే పరిమితమైంది. స్వర్ణాల సంఖ్య కూడా 28 నుంచి 21కి తగ్గింది. షూటింగ్, అథ్లెటిక్స్ వంటి కొన్ని విభాగాల్లో పతకాల సంఖ్య తగ్గినా.. హాకీ, ఆర్చరీ, గోల్ఫ్, రెజ్లింగ్ తదితర క్రీడల్లో భారత క్రీడాకారులు కొత్త చరిత్ర సృష్టించారు. చివరి వరకు పోరాడిన భారత్.. 21 స్వర్ణాలు, 32 రజతాలు, 32 కాంస్యాలతో 85 పతకాలు సాధించి నాలుగో స్థానంతో ఆసియా క్రీడల ప్రస్థానాన్ని ముగించింది.

## విద్యా, వైద్యంపై జిల్లాల వారీగా ప్రతి వారం సమీక్షించాలి

- జిల్లాల వారీగా విద్యా, వైద్యంపై అధికారుల వారపు సమీక్షకు ఆదేశం
- ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలి
- ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు, వైద్య పరికరాలు సిద్ధం చేయాలి
- ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, ఆస్పత్రులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి
- డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

హైదరాబాద్, నేటిధాత్రి:
విద్యా, వైద్య రంగాలపై జిల్లాల వారీగా అధికారులు ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాలపై సీఎంవో అధికారులతో శనివారం ఎంసీహెచ్‌ఆర్‌డీలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.
నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రుల పనులపై సీఎం ఆరా తీశారు. ఎల్బీనగర్, అల్వాల్, వరంగల్, ఉస్మానియా ఆస్పత్రుల పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆస్పత్రుల నిర్మాణం పూర్తయ్యే నాటికి సిబ్బంది నియామకాలు పూర్తి చేయాలని సూచించారు.

### ఆస్పత్రులనూ క్షేత్రస్థాయిలో పరిశీలించాలి..

వైద్యులు, ఇతర సిబ్బంది అవసరాలను



ముందుగానే గుర్తించాలని సీఎం సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలును వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఆయా ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి అన్ని వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ వసతిగృహాలను అధికారులు తప్పనిసరిగా సందర్శించాలని ఆదేశించారు. జిల్లాల్లోని ఆస్పత్రులను కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు.

### డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్..

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. అవసరమైన చోట ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టాలని సూచించారు. తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
ఈ సమ్మిట్ ఏర్పాట్లు, అతిథులు, పెట్టుబడులపై పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. త్వరలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.



## సీపీ సజ్జనార్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, నేటిధాత్రి:
హైదరాబాద్ భవానీనగర్ పోలీస్ స్టేషన్‌లో కస్టడీ వేధింపులపై తగిన విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆగస్టు 13న ఇచ్చిన ఆదేశాలను అమలు చేయకపోవడాన్ని సవాలు చేస్తూ మహ్మద్ షానవాజ్ ఆలం హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి. మాధవీదేవి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఎలాంటి క్రిమినల్ కేసులు లేకపోయినా పిటిషనర్‌ను ఆగస్టు 6న పోలీసులు తీసుకెళ్లి చిత్రహింసలకు గురిచేశారన్నారు. దీనిపై కమిషనర్‌తో సహా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో ఈ కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిపారు.
దీనిపై విచారించిన కోర్టు.. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించి, ఒకవేళ ఆరోపణలు వాస్తవమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటూ ఆగస్టు 13న కమిషనర్‌ను ఆదేశించినా చర్యలు తీసుకోలేదన్నారు. అందువల్ల కమిషనర్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని కోరారు.
వాదనలు విన్న న్యాయమూర్తి.. ప్రతివాది అయిన పోలీసు కమిషనర్ వి.సి. సజ్జనార్‌కు నోటీసులు జారీ చేస్తూ విచారణను నవంబర్ 6కు వాయిదా వేశారు.

## అంత్యక్రియలకు వెళ్తుండగా విషాదం!

వికారాబాద్, నేటిధాత్రి:
ఊరి అల్లుడి అంత్యక్రియలకు హాజరయ్యేందుకు బంధువులతో కలిసి బయలుదేరిన వారి ప్రయాణం విషాదాంతమైంది. వికారాబాద్ జిల్లా శంకర్‌పల్లి మండలం కేసారం నుంచి ధారూర్ మండలం చింతకుంటకు వెళ్తున్న ప్రైవేటు బస్సు అనంతగిరి ఘాట్ రోడ్డులో బోల్తా పడింది. బస్సులో దాదాపు 50 మంది ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. సుమారు 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

### క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు

ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంత్యక్రియల కోసం బయలుదేరిన కుటుంబాల్లో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రమాదానికి గల కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





- అనంతగిరి ఘాట్ రోడ్డులో బస్సు బోల్తా
- ముగ్గురు మృతి.. 15 మందికి తీవ్ర గాయాలు.. ఒకరి పరిస్థితి విషవ



నిష్పక్షపాత వార్తల నిలయం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 04-10-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 168 రూ॥ 6.00





- గేటెడ్ కమ్యూనిటీల మాయాజాలం
- ఆకాశహర్మ్యాలా? అనారోగ్య నిలయాలా?
- చుక్కలను తాకుతున్న మేడలు
- పాతాళానికి పడిపోతున్న బతుకులు
- పచ్చదనం వెనుక విషం
- రీసైకిల్ నీటితో పొంచివున్న ముప్పు!
- చెరువులను మింగేస్తున్న ఎస్టీపీలు
- నిశ్శబ్దంగా పర్యావరణ విధ్వంసం
- కాలుష్య కారకాలపై సర్కార్ ఉక్కుపాదం!
- ఆరోగ్య దీవులు'గా మారుద్దామా.. 'అనారోగ్య నిలయాలు'గా వదిలేద్దామా?










చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# అనారోగ్య నిలయాలు.. ఆకాశ హర్మ్యాలు?

## కాంక్రీట్ జంగిల్ మధ్య పర్యావరణం విలవిల

**హైదరాబాద్, నేటిధాత్రి:**
నేడు నగరాల్లో గేటెడ్ కమ్యూనిటీ సంస్కఅతి శరవేగంగా విస్తరిస్తోంది. పక్షులు ఎగరాల్సిన ఆకా శాన్ని ఆకాశహర్మ్యాలు ఆక్రమిస్తుంటే, మేఘాలుండాల్సిన చోట కాంక్రీట్ మేడలు వెలుస్తున్నాయి.ఆధునికతకు, విలాసవంతమైన జీవనానికి ప్రతీకలుగా భావిస్తున్న ఈ గేటెడ్ కమ్యూనిటీలు క్ర మంగా పర్యావరణ విధ్వంసానికి, మానవ అనారోగ్యానికి కేంద్రాలుగా మారుతున్నాయనేది నగ్నసత్యం. సాధారణంగా ఒక సగటు గ్రామం సుమారు 4,500 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంటుంది. అక్కడ ప్రజలు ప్రకఅతితో మమేకమై స్వేచ్ఛగా జీవిస్తారు. కానీ నేటి పట్టణీకరణలో అదే గ్రామం పీపుల్ కౌంట్ (జనాభా) కేవలం 5 ఎకరాల లోపు నిర్మించే హైరైజ్ అపార్ట్‌మెంట్ కాం ప్లెక్స్‌లలో కిక్కిరిసి జీవిస్తోంది. తక్కువ స్థలంలో వేలాది మంది నివసించడం వల్ల ఆ ప్రాంతం లో భూగర్భ జలాలు హరించుకుపోతున్నాయి. ఒకే చోట టన్నుల కొద్దీ తడి, పొడి చెత్త పేరుకుపోవడం వల్ల స్థానిక పర్యావరణ వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోంది.గేటెడ్ కమ్యూనిటీల్లో పర్యావరణ అనుకూలం అని చెప్పుకోవడానికి మురుగునీటి శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. కానీ, వాస్తవం దానికి భిన్నంగా ఉంది. అనేక కమ్యూనిటీల్లో నిర్వహణ లోపాల వల్ల నీరు పూర్తిగా రీ సైకిల్ కావడం లేదు. రసాయనాలు, హానికర బ్యాక్టీరియా అలాగే ఉండిపోతున్నాయి. ఈ సగం శుద్ధి చేసిన నీటినే అపార్ట్‌మెంట్ ఆవరణలోని లాన్‌లు, మొక్కలకు పడుతున్నారు. ఇది ఎండకుఆవిరై గాలిలో దుర్వాసనతో పాటు హానికరమైన ఏరోసోల్స్ వ్యాపింపజేస్తోంది. ఈ ఆవరణల్లో ఆడుకునే చిన్న పిల్లలు, వాకింగ్ చేసే పెద్దలు త్వరగా శ్వాసకోశ వ్యాధులు, చర్మ సమస్యలు, గ్యా స్ట్రో ఎంటరైటిస్ బారిన పడుతున్నారు. ఒకప్పుడు గేటెడ్ కమ్యూనిటీ అంటే క్లబ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, సూపర్ మార్కెట్ మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్టలలోనే రెండు, మూడు అంతస్తుల్లో ఆసుపత్రులు లేదా మల్టీ-స్పెషాలిటీ క్లినిక్‌లు నిర్మించే సంస్కఅతి పెరుగుతోంది. ఇది కేవలం అదనపు సదుపాయం కాదు, అక్కడ నివసించే వారి అనారోగ్య అవసరాలను పెట్టుబడిగా మార్చుకునే వ్యాపార వ్యూహం. అధిక జనసాంద్రత, కలుషితగాలి, రీసైకిల్ నీటి వల్ల వచ్చే రోగాలకు అక్కడికక్కడే 'చికిత్స' అందించే దుస్థితికి ఈ భవనాలు వేదికవుతున్నాయి.

### భూమిపై పెరుగుతున్న ఒత్తిడి

గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల్లో సగటున 4500 ఎకరాల్లో నివసించే ప్రజలు కేవలం ఐదెకరాలలోపు విస్తీర్ణంలో నిర్మించే గేటెడ్? కమ్యూనిటీల్లో నివసిస్తున్నారు. దీనివల్ల భూమిపై వత్తిడి విపరీతంగా పెరుగుతోంది. మరి గ్రామీణ ప్రాంతాల్లో గాలి నాణ్యత 30u60 మధ్యలో వుండగా, ఈ గేటెడ్ కమ్యూనిటీల్లో 120u180 (అనారోగ్యకరం) వరకు వుంటోంది. గాలినాణ్యత పడిపోవడంతో గేటెడ్ కమ్యూనిటీల్లో ఆస్తమా తదితర శ్వాసకోశ వ్యాధులు వేగంగా విస్తరిస్తున్నాయి.గ్రామాల్లో వ్యర్థాలు క్రమంగా ప్రకఅతిలో కలిసిపోతాయి. అదే గేటెడ్ కమ్యూనిటీల్లో రోజుకు సగటున 2నుంచి 5టన్నుల వరకు వ్యర్థాలు, బ్యాక్టీరియా, వైరస్‌లకు ఉత్పత్తి కేంద్రాలుగా మారుతున్నాయి. గ్రామాల్లో నీటివినియోగం పరిమితంగా వుండటంవల్ల సహజంగానే పునరుద్ధరణ జరుగు తుంది. ఇదే గేటెడ్ కమ్యూనిటీల్లో రోజుకు లక్షల లీటర్ల భూగర్భ జలాలను తోడేస్తుండటంతో భూగర్భజల నీటిమట్టం వేగంగా పడిపోతున్నది. ఆకాశాన్ని తాకే మేడలు అంతస్తుల పరంగా మన ఎదుగుదలను చూపించవచ్చు. కానీ, అవి మన ఆరోగ్యాన్ని, ప్రకఅతి సమతుల్యతను పాతాళానికి తొక్కుతున్నాయి. సరిగ్గా రీసైకిల్ కాని నీరు, కాంక్రీట్ జంగిల్స్ ఇచ్చే ఒత్తిడి మనుషులను రోగులుగా మారుస్తున్నాయి. ఇప్పటికైనా బిల్డర్లు, ప్రభుత్వాలు కేవలం లాభాల కోసమే కాకుండా, నిజమైన పర్యావరణ సమతుల్యత మరియు సరైన వ్యర్థాల నిర్వహణ వైపు అడుగులు వేయకపోతే, ఈ ఆకాశహర్మ్యాలు భవిష్యత్తులో "అనారోగ్య దీవులు"గా మిగిలిపోవడం ఖాయం.

హైదరాబాద్ ఐటీ కారిడార్ (గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, మణికొండ, తెల్లాపూర్, కోకాపేట) పరిధిలోని గేటెడ్ కమ్యూనిటీలలో ప్రస్తుతం మారుతున్న పరిస్థితులు, పర్యావరణ మరియుఆరోగ్య సవాళ్లకు సంబంధించిన నిర్దిష్ట వాస్తవ గణాంకాలు మరియు పరిశోధన వివరాలు అం దుబాటులో వున్నాయి. ఐఐటీ హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోని హైరైజ్ అపార్ట్‌మెంట్లలో అంతర్గత గాలి నాణ్యత పై ప్రత్యేక పరిశోధన చేపట్టింది. అపార్ట్‌మెంట్ల లోపల కార్బన్ డయాక్సైడ్ , విషపూరిత సూక్ష్మ ధూళి కణాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి.కోకాపేట, గచ్చిబౌలి పరిసరాల్లోని గేటెడ్ కమ్యూనిటీల ఇళ్లలో పి.ఎం. 2.5 సగటున52 $\mu g/m^3$, 10 స్థాయి116 $\mu g/m^3$ గా నమోదవుతోంది. ఇది అంతర్జాతీయ సురక్షిత ప్రమాణాల కంటే చాలా ఎక్కువ. కిటికీలు మూసి ఏసీలు వేసినా ఈ మైక్రో-డస్ట్ నుండి రక్షణ లభించడం లేదని ఈ అధ్యయనం తేల్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐయూఎం) మరియు జీహెచ్ఎంసీ పరిధిలో ప్రైవేట్ అపార్ట్‌మెంట్ల మురుగునీటి శుద్ధి ప్లాంట్లపై (ఎస్టీపీల)నిర్వహించిన ఆడిట్‌లోదిగ్భ్రాంతికర విషయాలు వెలుగుచూశాయి.ఆడిట్ చేసిన వాటిలో కేవలం 81% మాత్రమే ఏదో రకంగా పనిచేస్తుండగా, మిగిలినవి పూర్తిగా మూలనపడ్డాయి లేదా కేవలం బిల్డింగ్ పర్మిషన్ కోసం కాగితాలకే పరిమితమయ్యాయి.సరిగ్గా శుద్ధి చేయని నీటిని కమ్యూనిటీల లోపలే వదలడం వల్ల లేదా బయటి ఖాళీ స్థలాల్లోకి పంపడం వల్ల ఐటీ కారిడార్ వ్యాప్తంగా ప్రతిరోజూ లక్షలాది లీటర్ల క లుషిత నీరు భూమిలోకి చేరుతోంది. దీనివల్ల నల్లగండ్ల, మణికొండ వంటి ప్రాంతాల్లోని గేటెడ్ కమ్యూనిటీల అసోసియేషన్లకు జీహెచ్ఎంసీ గతంలో రూ.2 లక్షల వరకు జరిమానాలు కూడా విధించింది.

### భూగర్భజలాలను మింగేస్తున్న కాంక్రీట్ జంగిల్

భారీ ఆకాశహర్మ్యాల నిర్మాణం కోసం విపరీతంగా కాంక్రీట్ అడవులను సఅష్టించడం వల్ల ఐటీ బెల్ట్‌లో భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయాయి.గచ్చిబౌలి, తెల్లాపూర్, కోకాపేట హైరైజ్ భవనాల పరిసరాల్లో భూగర్భ జలాల మట్టం ఏకంగా 15 నుండి 25 మీటర్ల (సుమారు 50 - 80 అడుగులు) లోతుకు పడిపోయింది.
**అనంతగిరి, నేటిధాత్రి:** మండలం వసంతాపురం గ్రామంలో (ఎంజి ఎన్ఆర్ ఈ జి ఎస్) నిధులతో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం, రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా శక్తి భవనాలను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన పాలనా సేవలు అందించడంతో పాటు మహిళల అభివృద్ధి, సాధికారతకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం ద్వారా గ్రామ ప్రజలకు పంచాయతీ సేవలు మరింత సౌకర్యవంతంగా అందనున్నాయని పేర్కొన్నారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా శక్తి భవనం మహిళా సంఘాల కార్యకలాపాలు, సమావేశాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేత




**గీసుకొండ, నేటిధాత్రి:** గీసుకొండ మండల కేంద్రంలో కోట సమ్మయ్య, పసుల పోచయ్య అనే ఇరువురు అనారోగ్యంతో మరణించగా, సదరు వ్యక్తుల అంత్యక్రియల సహాయార్థం, అదే గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ అయిన పెగళ్ళపాటి లక్ష్మినారాయణ మానవత్వంతో స్పందించి రూ10 వేలు ఆర్థిక సహాయాన్ని పంపగా ఆ నగదును కర్ణకంటి రామ్మూర్తి మృతుల కుటుంబ సభ్యులకు చెరో ఐదువేల రూపాయల చొప్పున అందజేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ కోట ప్రమోద్, నాగరాజు ,నాయకులు తుప్పరి నరసింహ స్వామి,పసుల రాజేందర్, సంపత్ , బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలు కాదు దమ్ముంటే నిరూపించండి

- పేదల పెన్నిధిపైనా పనికి రాని అభాండాలు...
- కాంట్రాక్టుల కోసం కాదు పేదల కన్నీళ్లు తుడిచేందుకు వచ్చాడు..
- వేవ్ లో గెలవలె ప్రజా ఆశీర్వాదంతో గెలిచాడు...
- ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై ఆరోపణలపై పునరాలోచించాలి...
- యువజన కాంగ్రెస్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం...



**వర్ధన్నపేట, నేటిధాత్రి:** గత పాలకుల అక్రమాలు చూసి విసిగి వేసారిన ప్రజలు రానున్న కాలంలో ప్రజా పాలనలో ప్రజలతో మమేకమయ్యే నేత కావాలని గత ఎన్నికల్లో ఎన్ని కుట్రలు చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా కేఆర్ నాగరాజులు నియోజక వర్గ ప్రజలు పట్టం కట్టారని యువజన కాంగ్రెస్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుల్ల యాకాంతం అన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును నేరుగా ఏం చేయలేని కొందరు రాజకీయ పిరికి పందలు మీడియా ద్వారా చిల్లర ఆరోపణలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని యకాంతం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేకుండా గత మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలోనే ఉన్నప్పటికీ ప్రజలతో మరింత దగ్గరయ్యేందుకు ,వారికి సేవ చేసేందుకే ఎమ్మెల్యే నాగరాజు రాజకీయాల్లోకి వచ్చినట్లు యకాంతం తెలిపారు. ధనం,ధనం అని ప్రజలను మరిచి పాలించిన నేలన జనం జనం అనే నాయకుడు నిలబడి పాలన చేస్తుండడం తట్టుకోలేని కొందరు వ్యక్తులు కుట్రలు తమకు తెలుసునని వారికి కుట్రలకు తగిన గుణపాఠం సమయం వచ్చినపుడు ప్రజలే చెబుతారని అన్నారు. నిత్యం అక్రమాల వేదికగా నిలిచిన చోట అవినీతి పేరు లేకుండా చేస్తున్న ప్రజా పాలన ప్రత్యర్థుల భవిష్యత్తు ఆశలను తుదిపేస్తుండడం చూసి తట్టుకోలేక అవినీతి మరకలు అంటించాలని చూస్తే సహించేది లేదని యకాంతం హెచ్చరించారు. వేవ్ లో గెలవలె ప్రజా ఆశీర్వాదంతో గెలిచాడు ప్రజా పాలనలో సామాన్య ప్రజలకు సంక్షేమాన్ని అందించడం ఓర్చుకోలేని కొందరు దుర్మార్గులు వేవ్ లో గెలిచాడని పనికి రాని ఆరోపణలు చేస్తూ ప్రజా తీరుకు అపహాస్యం చేస్తున్నారని యకాంతం మండిపడ్డారు. వేవ్ లో గెలిచినట్లు చెబుతున్న వ్యక్తులు ప్రజల వేవ్ లో గెలిచాడని ఒప్పుకుంటే మంచిదని ప్రజలే ఓటు వేయకుండా గెలవలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మీరు గెలిస్తే గెలుపు వేరే వాళ్ళు గెలిస్తే వేవ్ అనడం మీ సంకుచిత మనసుకు సంకేతం అని యకాంతం అన్నారు. మీరు ఎన్ని కుట్రలు ఆరోపణలు చేసినా ప్రజాపాలనలో చేస్తున్న కార్యక్రమాలతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం,కేఆర్ నాగరాజు కలకాలం నిలిచిపోవడం పక్కా అని యకాంతం కొనియాడారు. కటిక బీదరికం,కంచు పళ్ళాలు కాదు కమిట్మెంట్ ఉన్నవారికే పదవులు లక్ష్యం కేఆర్ నాగరాజు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా వచ్చిన నాటి నుండి నియోజక వర్గంలో వచ్చిన పదవులు ,వాటికి కేటాయించిన వ్యక్తుల జీవితాలు తెలుసుకుంటే డబ్బుల ఆరోపణలు చేస్తున్న వ్యక్తులే తప్పు ఒప్పుకుంటారని యాకంతం దుయ్యబట్టారు. పార్టీని పట్టుకుని దశాబ్ద కాలంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా, పార్టీ మారాలని ఒత్తిళ్లు వచ్చినా పార్టీనే నమ్ముకుని ఉన్న వ్యక్తులకే పదవులు ఇచ్చి గౌరవించిన విషయాన్ని యకాంతం గుర్తు చేశారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని వ్యక్తులను రాజకీయాలలో ప్రధాన పాత్ర పోషించేలా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చూపిస్తున్న శ్రద్ధ భవిష్యత్ తరాలకు, యువనేతలకు ఆశాజనకంగా మారిందని అన్నారు. ఆర్థికంగా ఉన్నవార లేని వార అని చూడకుండా పార్టీ భవిష్యత్తు పార్టీపై కమిట్మెంట్ ఉన్న నేతలను ఎంచుకొని కార్యకర్తల అభీష్టం మేరకే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నామినేటెడ్ ,పార్టీ పదవుల్లో అవకాశాలు ఇస్తున్నారని ఇప్పటికైనా ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో తెలుసుకుని నిజాలను ప్రజల ముందు ఉంచాలని ఇటీవల ఎమ్మెల్యేపై పనికి రాని ఆరోపణలు చేసిన ఓ మీడియా చానల్ కి యకాంతం సూచించారు.

# అమీనాబాద్‌లో అంగన్వాడి నూతన భవనాన్ని ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**అనంతగిరి, నేటిధాత్రి:** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో (ఎంజీఎన్ఆర్ఇజిఎస్) నిధులు రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన అంగన్వాడి భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు మెరుగైన వాతావరణంలో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందించేందుకు అంగన్వాడి కేంద్రాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. నూతన భవనం అందుబాటులోకి రావడంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడి ల ద్వారా సేవలు మరింత సౌకర్యవంతంగా అందనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అంగన్వాడి సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు

## ఎస్సై పోచంపల్లి సతీష్.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని జూకల్ శివారులో గంజాయి సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చిట్యాల సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోచంపల్లి సతీష్ గారు తెలిపారు.

**సంఘటన వివరాలు:** తేదీ 03.10.2026 న ఉదయం చిట్యాల పోలీస్ స్టేషన్ ఎస్సై -2 పి. ఓంపాల్ కి జూకల్ శివారులోని కెనాల్ సమీపంలో గల ఖాళీ ప్రదేశంలో కొంతమంది గంజాయి సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందింది. అనంతరం ఎస్సై-2 పి. ఓంపాల్ గారు పోలీస్ సిబ్బంది లతో కలిసి ఉదయం 10:00 గంటల ప్రాంతంలో సంఘటనా స్థలానికి చేరుకోగా, పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ఐదుగురు వ్యక్తులను వెంబడించి అదుపులోకి తీసుకున్నారు.

**అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వివరాలు:**

మ్యాదరి ప్రశాంత్ (24 సం.), తండ్రి: సమ్మయ్య, నివాసం: చల్లగరిగా గ్రామం, చిట్యాల మండలం.
దూడపక ప్రకాష్ (21 సం.), తండ్రి: సంపత్, నివాసం: చల్లగరిగా గ్రామం, చిట్యాల మండలం.
బైస బన్నీ (23 సం.), తండ్రి: రఘుపతి, నివాసం: చల్లగరిగా గ్రామం, చిట్యాల మండలం.
కుంచం బన్నీ (22 సం.), తండ్రి: రమేష్, నివాసం: చల్లగరిగా గ్రామం, చిట్యాల మండలం.
పసరగొండ సంజయ్ రాజ్ (19 సం.), తండ్రి: రమేష్, నివాసం: ముచినిపర్తి గ్రామం, చిట్యాల మండలం.

**వైద్య పరీక్షల్లో పాజిటివ్..** వైద్య నివేదిక మరియు సమర్పించిన నివేదిక ఆధారంగా నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసుపై తదుపరి దర్యాప్తును వేగవంతం చేశామని, మండలంలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా లేదా విక్రయాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.

# 352 కొనుగోలు కేంద్రాల గుర్తింపు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట, నేటిధాత్రి:** ఖరీఫ్ 2026--27 సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లను సజావుగా, పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 352 ధాన్యం కొనుగోలు కేంద్రాలను గుర్తించగా, 267 కేంద్రాలను మొదటి దశలో ప్రారంభించేందుకు ప్రతిపాదించినట్లు తెలిపారు. మొదటి దశలో ప్రారంభించే కేంద్రాల్లో మౌలిక వసతులు, తూకం, నాణ్యత పరీక్ష, గన్నీ సంచులు, టార్పాలిన్లు, హమాలీలు, రవాణా, నిల్వ తదితర ఏర్పాట్లను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు సిద్ధంగా ఉంచాలి ప్రతి కొనుగోలు కేంద్రంలో తూకం యంత్రాలు, తేమ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ సంచులు, టార్పాలిన్లు, హమాలీలు తదితర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా రైతులకు అవసరమైన మేరకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్ ఎ క్యూ నాణ్యతా ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు టోకెన్ల జారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే తరలించాలి రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఎక్కువ కాలం నిల్వ ఉంచకుండా సత్వరమే సంబంధిత గోదాములకు తరలించేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రవాణాకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధంగా ఉంచి, సంబంధిత రవాణా కాంట్రాక్టర్లు, అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ధాన్యం రవాణా వాహనాల కదలికను (జిపిఎస్) ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఓ పి ఎం ఎస్ లో ఎప్పటికప్పుడు వివరాల నమోదుకొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను ఓ పి ఎం ఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన సన్న/ఫైన్ వెరైటీ ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా పారదర్శక కొనుగోళ్లు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో మధ్యవర్తుల ప్రమేయానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తావు లేకుండా, రైతుల నుంచి నేరుగా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా నకిలీ ట్రక్ చిట్స్, తప్పుడు రవాణా వివరాలు, నకిలీ వాహనాల వినియోగం లేదా ఇతర అక్రమాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. రైతులకు నష్టం కలిగించే విధంగా ఏవైనా అక్రమాలు లేదా తప్పిదాలు జరిగినట్లు గుర్తించినట్లయితే, బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారుల సమన్వయంతో నిరంతర పర్యవేక్షణ కొనుగోళ్లు, నాణ్యత పరీక్ష, తూకం, రవాణా, గోదాం నిల్వ, ఓ పి ఎం ఎస్ నమోదు, రైతులకు చెల్లింపులు తదితర అంశాలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. హరి సింగ్, జిల్లా పౌరసరఫరాల అధికారి వి. మోహన్ బాబు, జిల్లా మేనేజర్ (సివిల్ సప్లైస్) వి. శ్రీధర్ రెడ్డి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేష్ కుమార్, జిల్లా సహకార సూపరింటెండెంట్ కె. అంజయ్య, ఏ ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి, సివిల్ సప్లైస్ అసిస్టెంట్ మేనేజర్ బెన్నర్జీ, డి ఎం సి/ఎం ఈ పిఎం ఏ రమేష్ నాయక్‌తో పాటు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన పని వాతావరణం



**జైపూర్, నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం 6.0లో భాగంగా సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ)లో శనివారం (అక్టోబర్ 3) సామూహిక శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 2 నుంచి 31వ తేదీ వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ కార్యనిర్వాహక సంచాలకుడు చెన్నకేశవుల చిరంజీవి మాట్లాడుతూ కార్యాలయాలు, పని ప్రదేశాల్లో నిరంతరం పరిశుభ్రతను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రత్యేక కార్యక్రమం 6.0ను కేవలం ఒక్కరోజు శుభ్రత కార్యక్రమానికే పరిమితం చేయకుండా, పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణాన్ని నిరంతరం కొనసాగించాలని సూచించారు. కార్యాలయ స్థలాలను సమర్థవంతంగా వినియోగించడం,పాత,అనవసర రికార్డులను క్రమబద్ధీకరించడం,పనికిరాని సామగ్రి,ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నిబంధనల ప్రకారం వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పరిశుభ్రతతో పాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడం,కార్యాలయ ప్రాంగణాలను సుందరీకరించడం,భౌతిక, ఎలక్ట్రానిక్ రికార్డులను సమీక్షించి అవసరం లేని వాటిని తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వివరించారు. అనంతరం ఎస్టీపీపీ ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక శుభ్రత కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని బీఎండీ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పీసీఎస్) వి.వి. సుధాకర్‌రెడ్డి, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు డి.పంతులు,ప్రధానాధికారి (ఓఅండ్ఎం) కె.శివప్రసాద్, డీజీఎం (పర్యావరణం) సి.హెచ్.వాసుదేవమూర్తి, వ్యక్తిగత విభాగాధిపతి ఎస్.వి.రాజేశ్వర్‌రావుతో పాటు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ప్రత్యేక కార్యక్రమం 6.0లో భాగంగా ఎస్టీపీపీలో పరిశుభ్రత,రికార్డుల నిర్వహణ, స్థలాల సమర్థవంతమైన వినియోగం,పనికిరాని సామగ్రి, ఎలక్ట్రానిక్ వ్యర్థాల క్రమబద్ధమైన నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాలు అక్టోబర్ 31 వరకు కొనసాగనున్నాయి.

# రీ సర్వేను పరిశీలించిన ఆర్డీఓ వెంకన్న



**పరకాల, నేటిధాత్రి:** కామారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను ఆర్డీఓ వెంకన్న శనివారం పరిశీలించారు. రీ సర్వేలో భాగంగా చేపడుతున్న పనులను పరిశీలించిన ఆయన,గ్రామ సరిహద్దులు,గ్రామానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు రైతులందరూ అధికారులకు సహకరించాలని ఆర్డీఓ వెంకన్న విజ్ఞప్తి చేశారు. భూముల వివరాల సేకరణ,సర్వే ప్రక్రియలో రైతులు సహకరించి,రీ సర్వేను సజావుగా పూర్తి చేసేందుకు తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ విజయ్ కుమార్,అదనపు గిర్దావర్ ఖయ్యూం,గ్రామ పాలన అధికారి రవి,సర్వే సిబ్బంది,రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీలలో విద్యాలయ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని విద్యాలయ పాఠశాల విద్యార్థులు నేషనల్ ఇంటర్ డిస్టిక్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 10,12,14 వయసు విభాగంలో 30 మంది విద్యార్థులు పాల్గొనగా 22 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచారు. 6గురు విద్యార్థులు బంగారు,12 మంది విద్యార్థులు రజత,నలుగురు విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ ఆర్విఎన్ రావు(గోపి)వైస్ ప్రిన్సిపల్ హిమబిందు పీడీలు మహేందర్,కరుణాకర్ మరియు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులను సన్మానించి వారికి అభినందనలు తెలియజేశారు.




- The Illusion of Gated Communities
- Skyscrapers or Hubs of Ill-Health?
- Towers Touching the Sky, Lives Plummeting to the Depths
- Toxins Lurking Behind the Greenery
- The Hidden Peril of Recycled Water!
- STPs Devouring Lakes
- Silent Environmental Destruction
- Government Cracks Down on Polluters!
- Shall We Transform Them into 'Health Havens' or Leave Them as 'Hubs of Ill-Health'?











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# Environment Struggles amidst the Concrete Jungle

**Hyderabad , NetiDhathri :**
Today, the culture of gated communities is spreading rapidly across cities. Skyscrapers are encroaching upon the airspace meant for birds, and concrete towers are rising where clouds once drifted. It is a stark reality that these gated communities—often viewed as symbols of modernity and luxury—are gradually turning into epicenters of environmental degradation and health issues. Typically, an average village spans about 4,500 acres, where people live freely in harmony with nature. In contrast, under modern urbanization, a population equivalent to that entire village is now crammed into high-rise apartment complexes built on less than five acres of land. The concentration of thousands of people in a limited area is depleting groundwater reserves. The accumulation of tons of wet and dry waste in a single location is severely damaging the local ecosystem. Gated communities often install sewage treatment plants to project an eco-friendly image; however, the reality is quite different. Due to maintenance lapses in many communities, the water is not fully recycled, leaving behind chemicals and harmful bacteria. This partially treated water is used to irrigate lawns and plants within the complex. As it evaporates in the heat, it releases foul odors and harmful aerosols into the air. Consequently, children playing and adults walking in these premises are increasingly prone to respiratory ailments, skin problems, and gastroenteritis. While gated communities once featured only amenities like clubhouses, swimming pools, and supermarkets, the trend has shifted. There is a growing trend of constructing hospitals or multi-specialty clinics—spanning two or three floors—directly within these gated community projects. This is not merely an added amenity but a business strategy designed to capitalize on the healthcare needs of the residents. These buildings are becoming sites where on-the-spot 'treatment' is provided for ailments caused by high population density, polluted air, and recycled water.

### Increasing Pressure on Land

In rural and semi-urban areas, populations that would typically inhabit an expanse of 4,500 acres are now being concentrated into gated communities covering less than five acres. This is placing immense pressure on the land. While air quality in rural areas ranges between 30 and 60, it reaches levels of 120 to 180 (unhealthy) within these gated communities. Consequently, the decline in air quality is leading to a rapid rise in asthma and other respiratory ailments among residents. In villages, waste naturally integrates back into the environment; in contrast, gated communities generate an average of 2 to 5 tons of waste daily, becoming breeding grounds for bacteria and viruses. While limited water usage in villages allows for natural replenishment, the extraction of hundreds of thousands of liters of groundwater daily in gated communities is causing the water table to plummet rapidly. Skyscrapers may symbolize our growth in terms of vertical expansion, yet they are driving our health and ecological balance into the depths of decline. Improperly recycled water and the stress induced by these "concrete jungles" are turning people into patients. Unless builders and governments move beyond a sole focus on profits and take concrete steps toward genuine environmental balance and proper waste management, these skyscrapers are destined to become "islands of ill-health" in the future.

Concrete data and research findings are available regarding the evolving conditions and the environmental and health challenges facing gated communities within Hyderabad's IT corridor (Gachibowli, Hitech City, Kondapur, Manikonda, Tellapur, and Kokapet). IIT Hyderabad conducted a specific study on indoor air quality in high-rise apartments across this IT corridor. Levels of carbon dioxide and toxic fine dust particles inside the apartments were found to have reached hazardous levels. In gated communities around Kokapet and Gachibowli, average PM 2.5 levels were recorded at 52 µg/m³ and PM 10 levels at 116 µg/m³—figures far exceeding international safety standards. The study concluded that even keeping windows closed and running air conditioners offers no protection against this micro-dust. An audit conducted by the National Institute of Urban Management (NIUM) and the GHMC regarding sewage treatment plants (STPs) in private apartments has revealed shocking findings. While only 81% of the audited plants were operational to some extent, the rest were either completely abandoned or existed merely on paper to secure building permits. Millions of liters of contaminated water seep into the ground daily across the IT corridor because inadequately treated water is discharged within the communities or released into nearby open spaces. Consequently, the GHMC has previously imposed fines of up to ¹ 2 lakh on gated community associations in areas like Nallagandla and Manikonda.

### Concrete Jungle Devouring Groundwater

Groundwater levels in the IT belt have plummeted drastically due to the rampant construction of massive high-rise buildings—creating a veritable "concrete jungle." In the vicinity of high-rises in Gachibowli, Tellapur, and Kokapet, the groundwater table has dropped by as much as 15 to 25 meters (approximately 50–80 feet).

Consequently, borewells have dried up, forcing some large gated communities to incur additional monthly expenses ranging from ¹ 10 lakh to ¹ 15 lakh for alternative water supplies and private water tankers. Meanwhile, residents of over 30 colonies and gated communities in areas adjacent to the IT corridor—such as Bachupally, Miyapur, Nizampet, and Nallagandla—are constantly grappling with the menace of pollution. Incidents of small children and the elderly requiring hospitalization due to breathing difficulties—caused by odors from nearby industrial zones and poorly maintained Sewage Treatment Plants (STPs) within apartment complexes—are frequently reported here. Consequently, four out of every ten new large gated community projects in these areas are highlighting "in-house healthcare clinics or hospitals" as a key attraction in their promotional brochures. The National Green Tribunal (NGT) has also expressed concern over the severe contamination of the city's vital drinking water and environmental resources, caused by untreated STP waste from high-rise buildings near IT corridor lakes (such as Durgam Cheruvu and Khajaguda Cheruvu) flowing directly into these water bodies.

To cut costs on waste treatment or due to technical malfunctions, gated community administrators often secretly discharge partially treated or untreated sewage into nearby lakes via local drains and stormwater channels during the night. This leads to severe contamination of water resources; the sewage contains high levels of human waste and detergents (from soaps and shampoos). These contain high levels of chemicals such as nitrogen and phosphorus. Once these chemicals mix with the pond water, they act as potent fertilizers for algae and water hyacinths. Consequently, within just a few months, the entire pond becomes blanketed in a thick layer of green water hyacinths. Many lakes in Hyderabad's IT corridor are facing extinction in this very manner. The dense mat of algae and water hyacinths prevents sunlight and atmospheric oxygen from penetrating the water. Furthermore, bacteria decomposing the sewage waste consume vast amounts of the dissolved oxygen present in the water. As oxygen levels plummet to zero, fish and other aquatic organisms suffocate and die in the thousands, floating to the surface. Untreated water from Sewage Treatment Plants (STPs) contains hazardous bacteria such as E. coli and fecal coliforms. When this water enters the lakes, it becomes foul, leading to a massive proliferation of mosquitoes and flies. Residents in the vicinity are exposed not only to mosquito-borne diseases like dengue and malaria but also to airborne skin ailments and respiratory issues. A lake is not merely a visible water body; it serves as a vital recharge system that channels water into the earth's subsurface layers. When chemicals from Sewage Treatment Plants (STPs) enter the lake, the toxic water gradually seeps into the ground. Consequently, water in borewells within a 2-to-3-kilometer radius becomes contaminated, turning toxic due to increased hardness, salinity, and fluoride levels. STP waste contains heavy metals—such as cadmium, chromium, and nickel—and microplastics, originating from the various cleaning agents and cosmetics used in apartments. These substances accumulate in the bodies of algae and fish within the lake. Consuming such fish severely impacts human health, leading to life-threatening conditions like liver disorders and cancer. Once a thriving tourist attraction, the lake is now choked with water hyacinths and emits a foul odor, primarily due to the influx of drainage water and STP discharges from surrounding high-rise buildings. Environmentalists and the National Green Tribunal (NGT) have expressed strong indignation over the direct discharge of waste from gated communities in the area into these water bodies.

### Government and HYDRAA Action Plan

The Telangana government and HYDRAA have intensified their monitoring of the pollution affecting lakes and ponds across the city—including the Hyderabad IT corridor—caused by sewage and waste from gated communities' Sewage Treatment Plants (STPs). Beyond merely demolishing unauthorized structures, they are taking rapid strides to restore water bodies and enforce strict measures against polluters. The Telangana Pollution Control Board (TGPCB) and HYDRAA have jointly deployed special teams to the field. Advanced technology is being utilized to continuously monitor water quality in the city's major lakes. Special surveillance is in place to detect whether gated communities are discharging untreated sewage from their STPs into drains during the night. HYDRAA is exploring innovative, scientific, and cost-effective methods to treat sewage flowing into the lakes. In collaboration with BITS Pilani (Goa Campus), they are piloting a new technology known as "Nature-Based Vertical Flow Constructed Wetlands." Plans have been formulated to fully purify sewage using plants and specialized stationary layers—employing a natural process—before the water enters the lake. A pilot project for this initiative was launched at the Bam Rukn-ud-Dowla lake. The HYDRA Commissioner has issued stern warnings to major real estate companies and gated community associations that violate regulations. Every large apartment complex is required to submit records regarding their Sewage Treatment Plants (STPs) and operational performance. If sewage or construction debris is illegally dumped in lake buffer zones or Full Tank Level (FTL) areas, the vehicles involved are seized, and criminal cases are registered against the builders and management.

### Lake Restoration

HYDRA has evolved beyond its role as a protection agency to become an organization dedicated to lake restoration. In the first phase, it successfully undertook restoration work on six lakes, including Kukatpally Nalla Cheruvu, Bathukammakunta, and Bam Rukn-ud-Dowla. As part of this effort, accumulated plastic waste, chemical waste, and water hyacinth—which had built up over decades—were removed. In the second phase, work has been accelerated with a substantial budget to de-pollute another 14 lakes, including Thammidikunta and Sunnam Cheruvu in the IT corridor. HYDRA has also undertaken specific engineering works to prevent apartment sewage from mixing with stormwater drains. Special diversion drains are being constructed to redirect STP waste into main sewerage lines, preventing it from flowing directly into lakes.

"We are realizing only now that the flats we purchased for crores—after being swayed by attractive brochures—could ultimately ruin our health. Therefore, alongside the strict measures taken by government bodies like HYDRA, gated community societies must also act responsibly and ensure their STPs operate with 100% efficiency; only then can we prevent these 'concrete jungles' from becoming a curse."



# సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలి!

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం

**5న అంబేద్కర్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ పాదయాత్ర..**
**6, 7, 8 తేదీల్లో మండలాల్లో నిరసనలు**

హనుమకొండ, నేటిధాత్రి:
దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమైన ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం మరింత బలపడేలా ఎన్నికల సంఘం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఇండియా కూటమి సంయుక్త విలేకరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్య విలువలను కాపాడాలి

ఈ సందర్భంగా కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నారని ఆరోపిస్తూ కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్‌కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలిపారు.

### 5న భారీ పాదయాత్ర

ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో భాగంగా అక్టోబర్ 5న హనుమకొండ అంబేద్కర్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల ఆధ్వర్యంలో భారీ పాదయాత్ర నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో మండల స్థాయిలో నిరసన కార్యక్రమాలు, తీర్మానాలు చేపట్టి ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ గళాన్ని బలంగా వినిపిస్తామని చెప్పారు.

### ప్రజలు భాగస్వాములు కావాలి

ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. భాజపా ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థల ద్వారా నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూ దారుణ చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. రానున్న రోజుల్లో భాజపాకు ప్రజలు తగిన రీతిలో సమాధానం చెబుతారని అన్నారు.
సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్, సీపీఎం జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నున్న అప్పారావు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, సీపీఐ జిల్లా కార్యదర్శి బిక్షపతి, వరంగల్ పార్లమెంట్ ఇన్‌ఛార్జి దుద్దిళ్ల శ్రీనుబాబు, వివిధ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం

- హక్కులు, ఉద్యోగ భద్రతకు అండగా ఉంటాం
- గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ, నేటిధాత్రి:
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, మెరుగైన పని పరిస్థితుల కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. టీజీఎస్ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ డిపో పరిధిలో హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

### కార్మికుల సమస్యలపై ఆరా

ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులను కలిసి వారి సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడంలో వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.

### హక్కుల పరిరక్షణకు అండగా

సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం నిరంతరం అండగా ఉంటామని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సంస్థను మరింత బలోపేతం చేయడంలో కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

### మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి

ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కార్మికులను కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జయశ్రీకి న్యాయం చేయకుంటే ఆందోళనలు ఉధృతం



- 24 గంటల్లో బాధితురాలిని విడిపించాలి
- ఆస్తులు అప్పగించి న్యాయం చేయాలి..

**టీఆర్‌పీ మహిళా ఉపాధ్యక్షురాలు సంగెం స్వరూప హెచ్చరిక**

హనుమకొండ, నేటిధాత్రి:
హనుమకొండ నగరంలోని 52వ డివిజన్ రాంనగర్‌కు చెందిన గూడూరు జయశ్రీ, ఆమె మైనర్ కుమార్తె తేజస్వినిని అత్త మీరాబాయి 12 రోజులుగా ఇంట్లో నిర్బంధించి వేధిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సంగెం స్వరూప ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బాధితులను నిర్బంధించిన ఇంటి వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.

గతంలోనూ వేధింపులు

జయశ్రీని ఆమె అత్త మీరాబాయి గతంలోనూ వేధించారని సంగెం స్వరూప తెలిపారు. సుబేదారి పోలీసుల జోక్యంతో 2016లో జయశ్రీతో పాటు ఆమె ఇద్దరు పిల్లలకు రాంనగర్‌లోని ఇల్లు, ఇతర ఆస్తులను నోటరీ పత్రం ద్వారా రాసిచ్చినట్లు పేర్కొన్నారు.

12 రోజులుగా నిర్బంధం

12 రోజుల క్రితం మీరాబాయి తన కుమార్తెలు, అల్లుళ్లతో పాటు గుర్తుతెలియని వ్యక్తులను తీసుకొచ్చి జయశ్రీ, ఆమె కుమార్తె తేజస్వినిని ఇల్లు ఖాళీ చేయాలని బెదిరించారని ఆరోపించారు. వారు నిరాకరించడంతో ఇంట్లోనే ఉంచి తాళం వేసి నిర్బంధించారని తెలిపారు.

24 గంటల గడువు

గతంలో రాసిచ్చిన ఇల్లు, ఇతర ఆస్తులను జయశ్రీకి అప్పగించి న్యాయం చేయాలని, వెంటనే ఆమెను నిర్బంధం నుంచి విడిపించాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లో చర్యలు తీసుకోకుంటే హనుమకొండ కలెక్టరేట్, పోలీస్ కమిషనర్ కార్యాలయం ఎదుట ఆందోళనలు ఉధృతం చేస్తామని, రాస్తారోకోలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. బాధితురాలిని నిర్బంధించిన మీరాబాయిపై చట్ట ప్రకారం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు తాటికొండ సద్గుణ, గట్టికొప్పుల రాములు, మోటపోతుల అభిజిత్, గట్టికొప్పుల పద్మ, సంగ సుగుణ, గూడూరు కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు ఏమయ్యాయి?

**●కాంగ్రెస్ ప్రభుత్వంపై అరూరి రమేష్ ధ్వజం**





- రెండేళ్ల అధికారం ఉండగానే అభ్యర్థులను బలవంతంగా పెట్టాల్సిన దుస్థితి
- రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?.. నిరుద్యోగ భృతి ఊసేది?
- గత ప్రభుత్వ ఉద్యోగాలను తన ఖాతాలో వేసుకుంటున్నారు
- ఒక్క నోటిఫికేషన్ లేకుండానే 30 వేల ఉద్యోగాలంటూ ప్రచారం
- ప్రజల హామీల అమలుకు ప్రశ్నించే గొంతుకలు కావాలి
- రైతులు, మహిళలు, నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఆరోపణ

## "ప్రశ్నించే గొంతుకలకు బలం ఇవ్వండి.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీర్పు చెప్పండి"

- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి
- బీఆర్ఎస్ అభ్యర్థికి పట్టభద్రులు అండగా నిలవాలి





వర్ధన్నపేట, నేటిధాత్రి:
వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు, ఎస్ఐఆర్, సామాజిక మాధ్యమాల వారియర్స్ సమీక్ష సమావేశం వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హెచ్ఆర్ఎస్ గార్డెన్స్‌లో శనివారం జరిగింది. ఈ సమావేశంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని మాట్లాడారు.

### హామీల అమలుపై నిలదీయాలి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రెండు లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్ వంటి హామీలు ఇచ్చిందని.. వాటి అమలుపై స్పష్టత లేదని అరూరి రమేష్ విమర్శించారు. ప్రభుత్వం 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతోందని, గత ప్రభుత్వ హయాంలో భర్తీ చేసిన ఉద్యోగాలను కూడా తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే 30 వేల ఉద్యోగాలు ఇచ్చామని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

### ప్రశ్నించే గొంతుకలు కావాలి

ఎన్నికల ముందు ఒకలా.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్న ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసేలా ప్రభుత్వాన్ని నిలదీయాలంటే ప్రశ్నించే వ్యక్తులకు బలం ఇవ్వాలని కోరారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు సహా అన్ని వర్గాలను ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.

### 'మళ్లీ ఓటు వేయాలా?'

అరచేతిలో వైకుంఠం చూపించి ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేయాలా? అని అరూరి రమేష్ ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. పదేళ్లపాటు పనిచేసిన కేసీఆర్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

### రాజకీయ పునరావాసం కోసమేనా?

ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంకా రెండేళ్ల అధికారం ఉండగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బలవంతంగా పెట్టాల్సిన పరిస్థితి రావడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. గత మూడేళ్లుగా ప్రతిపక్షంగా బీఆర్ఎస్ అన్ని అంశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువతకు బాసటగా బీఆర్ఎస్ నిలిచిందని తెలిపారు. రాజకీయ పునరావాసం కోసం కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటరుగా నమోదు చేసుకుని ఎన్నికల్లో ప్రభుత్వ పనితీరుపై తమ నిర్ణయం వ్యక్తం చేయాలని కోరారు.

# సామాన్యులపై ధరల మోత!?



డెస్క్, నేటిధాత్రి:
ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైంది. ఈసారి భారత్‌లోకి నైరుతి ఆగమనం ఆలస్యమైంది. భారత వాతావరణ శాఖ మే 26న నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ, ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. జూన్ 1వ తేదీన కూడా ప్రవేశించలేదు. నాలుగు రోజులు ఆలస్యంగా కేరళలోకి ప్రవేశించాయి. కానీ ఆశించినంతగా వర్షాలు కురవలేదు. ఈ లోటు వర్షపాతంతో నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంది. మరోవైపు వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయం సజావుగా సాగక, వ్యవసాయాధారిత సరుకులపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదు. తద్వారా సామాన్యులపై ధరల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది. ఆహార సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనిపిస్తున్నాయి.
ఈ మధ్య న్యూయార్క్ ఏషియా సొసైటీ వేదిక మీద భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ రానున్న ఆహార సంక్షోభం గురించి చేసిన హెచ్చరికలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. ఆయన చేసిన హెచ్చరిక కొత్తగా పుట్టుకొచ్చింది కాదు. కొన్నాళ్లుగా దానిపై దేశంలో చర్చ నడుస్తూనే ఉన్నది. గోడదెబ్బ, చెంపదెబ్బ అన్నట్టుగా అంతర్జాతీయ సమస్యలు ఒకవైపు, పర్యావరణ క్షీణత మరోవైపు నుంచి తరుముతున్నాయి.
ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ఇరాన్‌పై అమెరికా యుద్ధం అంతర్జాతీయంగా చమురు, ఎరువుల సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. అమెరికా విధిస్తున్న పరిహార ఆంక్షలు దీనికి ఆజ్యం పోస్తున్నాయి. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు, ఇంధన ధరల అస్థిరత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఈ సంక్షోభం భారత్‌పై ఎంత ప్రభావం చూపుతున్నదో నిర్ణయించేది మన దేశీయ సంసిద్ధత, విధానాల పటిష్టత, రాజకీయ విజ్ఞత మాత్రమే.
దిగుమతులపై అధికంగా ఆధారపడటం భారత ఆర్థిక వ్యవస్థ ప్రధాన బలహీనత. ఇంధనం, ఎరువులు, ముడిసరుకుల విషయంలో విదేశీ మార్కెట్లపై ఆధారపడటం వల్ల అంతర్జాతీయ ధరలు పెరిగితే దేశీయంగా ఆ భారం మోయక తప్పదు. మరోవైపు సబ్సిడీలు పెంచాల్సి రావడం సహజం. ఆర్థిక లోటు పెరుగుదల, పరిమిత ఆదాయ వనరులు ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సామర్థ్యానికి పరీక్షలుగా మారాయి. ఇక ఎల్‌నినో ప్రభావం ఈ సవాళ్లకు మరొక అదనపు ముప్పును జోడిస్తున్నది. సాధారణంగా ఎల్‌నినో వల్ల వర్షపాతం తగ్గిపోయి, ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. దీనివల్ల పంటలు దెబ్బతిని ఆహార కొరత ఏర్పడుతుంది. మహారాష్ట్రలో ఇప్పటికే కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మన రాష్ట్రంలో ఈ ఏడాది మొత్తంగా చూస్తే వర్షపాతం సాధారణ స్థాయిలో ఉన్నట్టు చెబుతున్నప్పటికీ, 18 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఇటీవలి వర్షపాతం గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆగస్టులోనే సుమారు 38 శాతం వరకు వర్షాభావం నమోదవడం, మొత్తం మాన్సూన్ కూడా సాధారణ స్థాయికి తగ్గిపోవడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి.
ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఏర్పడిన వర్షాభావంలో భాగమే ఇది. దేశం మొత్తం గత దశాబ్దంలోనే కనిష్ఠ వర్షపాతం నమోదవడం ఈ సమస్యకు స్పష్టమైన సూచన. నాగార్జునసాగర్ వంటి కీలక జలాశయాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిండలేదు. ప్రవాహాలు అస్థిరంగా ఉండటం వల్ల భవిష్యత్ నీటి లభ్యతపై స్పష్టత లేదు. ముఖ్యంగా సెప్టెంబర్-అక్టోబర్‌లో వచ్చే ప్రవాహాలపై ఆధారపడే పరిస్థితి గతంలో ఉన్నా, ఇప్పుడు వర్షాల అస్థిరత కారణంగా ఆ నమ్మకం తగ్గిపోయింది.
దేశవ్యాప్తంగా పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉన్నది. దక్షిణ భారత రాష్ట్రాల రిజర్వాయర్లు కేవలం సుమారు 50 శాతం సామర్థ్యంతోనే ఉండటం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అందుబాటులో ఉన్న ప్రాజెక్టులను పడావుపెట్టి, పెండింగ్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల సాగునీరు తగిన స్థాయిలో అందుబాటులోకి రావడం లేదు. భూగర్భ నీటిమట్టాలు భారీగా పడిపోతున్నాయి. మరోవైపు పంట పెట్టుబడుల సమస్య వేధిస్తున్నది. ఇవన్నీ వెరసి సాగును సంకటంలో పడేస్తున్నాయి.
ప్రస్తుతం దేశంలో ఆహార కొరత లేకపోయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగుదల సమస్య మాత్రం తీవ్రంగానే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. బహిరంగ మార్కెట్లో ఇప్పటికే రూ.70 దాటిన బియ్యం ధరలు సెంచరీ కొడతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఉల్లిగడ్డల ధరలు కూడా కిలో రూ.60 దాటిపోయాయి. ఇక కూరగాయలు, ఇతర సరుకుల ధరలు సామాన్యులకు మోయరాని భారంగా పరిణమిస్తున్నాయి.
ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆహార సమస్య తీవ్రరూపం దాల్చవచ్చని విదేశాంగ మంత్రి చేసిన హెచ్చరిక ప్రాముఖ్యం సంతరించుకున్నది. ధరల సమస్య స్థానంలో తీవ్రమైన ఆహార కొరత ఎదురుకాకుండా చూడటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెనుసవాల్‌గా ఉంటుంది. తక్షణం వ్యవసాయరంగ సమస్యలపై అవి సమన్వయంతో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి.
ఏది ఏమైనా ఈసారి ఎల్‌నినో సృష్టించిన ఈ పెను విపత్తును ముందుగా గ్రహించి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకుంటే తప్ప, ఈ గండం నుంచి గట్టెక్కే పరిస్థితులు లేవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# వృద్ధురాలి హత్య, దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

**నిందితుడి అరెస్ట్,బంగారు పుస్తెలు,ఇనుపరాడ్ స్వాధీనం**



పరకాల,నేటిధాత్రి:
ఆకులవాడలో వృద్ధురాలి హత్య,మరో వృద్ధురాలిపై దాడి చేసి దోపిడీ చేసిన కేసును పరకాల పోలీసులు ఛేదించారు. ఈ కేసులో రాంనగర్‌కు చెందిన నేరెళ్ల రమేష్ (38)ను అరెస్ట్ చేశారు. శనివారం వెల్లంపల్లి రోడ్డులోని మున్సిపల్ కార్యాలయం మార్గంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా పట్టుకుని విచారించారు. పోలీసుల విచారణలో సెప్టెంబర్ 30న అర్ధరాత్రి ఆకులవాడలో వృద్ధ మహిళలు ఒంటరిగా ఉంటున్న ఇంట్లోకి పైకప్పు ద్వారా ప్రవేశించిన రమేష్,వారు కేకలు వేయడంతో ఇనుపరాడ్‌తో దాడి చేసినట్లు వెల్లడైంది. ఈ ఘటనలో కోడెల సుగుణ మృతి చెందగా,కోడెల లసుమక్క తీవ్రంగా గాయపడ్డారు. అనంతరం రెండు బంగారు పుస్తెలు,రూ. 1,000 నగదు తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి సుమారు 2 గ్రాముల బరువున్న రూ. 30 వేల విలువైన రెండు బంగారు పుస్తెలు స్వాధీనం చేసుకున్నారు. అతడి ఇంటి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన ఇనుపరాడ్,రక్తపు మరకలున్న ఆకుపచ్చ షర్టు,నీలం జీన్స్ ప్యాంట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# వికసిత్ సంకల్ప యాత్రకు వరంగల్‌లో ఘన స్వాగతం

- తిరుపతి నుంచి భద్రాచలం మీదుగా వరంగల్‌కు బైక్ ర్యాలీ
- తెలుగు యువత ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సంఘీభావం



వరంగల్, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత్ సంకల్ప యాత్ర బైక్ ర్యాలీ వరంగల్ మహానగరానికి చేరుకుంది. రాయలసీమ ప్రాంతంలోని తిరుమల తిరుపతి దేవస్థానం సన్నిధి నుంచి ప్రారంభమైన ర్యాలీ తెలంగాణలోని భద్రాచలం శ్రీరాముడి సన్నిధి మీదుగా ఖమ్మం చేరుకుని అక్కడి నుంచి వరంగల్‌కు వచ్చింది.

### తెలుగు యువత సంఘీభావం

వరంగల్ ఉమ్మడి జిల్లా తెలుగు యువత తరఫున ర్యాలీకి సంఘీభావం, మద్దతు ప్రకటిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి కొంగర ప్రభాకర్, తెలుగు యువత వరంగల్ పార్లమెంట్ అధ్యక్షుడు పోతురాజు అనిల్‌కుమార్ నాయకత్వంలో తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు ర్యాలీకి స్వాగతం పలికారు.

### అభివృద్ధి, సంక్షేమంపై ప్రచారం

ఎన్డీఏ కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఈ బైక్ ర్యాలీ కొనసాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తిరుపతి నుంచి ప్రారంభమైన యాత్ర తెలంగాణ మీదుగా కొనసాగి వరంగల్ చేరడంతో తెలుగు యువత శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999